Regd. No. H- NL 15

12 పేజీలు 75 పైసలు

21-5-1982 శుక్రవారం

ప్రఖ్యాతిగాంచిన
అన్ని మిల్లుల
సూటింగులు
షర్టింగులు

మాడరన్ స్టోర్సు
ట్రంకురోడ్ - నెల్లూరు.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 53 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 20

Grams : XEROX
జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
దస్తావేజులు, మార్కుల జాబితాలు
ప్రొవిజనల్సు, సైసెన్సులు, ప్లానులు,
రేడియో డయాగ్రాములకు కాపీలు
తీసియివ్వబడును.
Rtn. ఉ. సి. హరిబాబు,
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
Phone : 3649

మంత్రివర్గ విస్తరణ హుళక్కేనా?

మంత్రివర్గ విస్తరణ హుళక్కేనా? రాష్ట్ర రాజకీయవర్గాలలో ఇప్పుడు ఈ అనుమానం పొడసూపుతున్నది. మంత్రివర్గ విస్తరణ చేస్తానని ముఖ్యమంత్రి మూడునెలలుగా అంటూనే వున్నాడు. మరొక వారంరోజులలో ఈపని ముగిస్తానని ఆయన గత నెలాఖరులో చెప్పారు; ఢిల్లీ ప్రయాణానికి ఉద్యుక్తులయ్యారు. ప్రాతినిధ్యం కల్పించాలనికూడా ఆయన ఆతురతతో వున్నట్టు. అయితే ఆయన ...

★ హైదరాబాదు లేఖ ★

అంతకంటే ఎక్కువశ్రద్ధ కొందరు మంత్రుల ప్రాబల్యం తగ్గింపుపై చూపుతున్నా... మట్టుకంటే ఏమవుతుందోనన్న భయం ఆయనకు వుంది. పోర్టుఫోలియోలు కొన్నింటిని వారినుండి లాగించడం ద్వారా తమ ఆధిక్యతను నిలబెట్టుకో...

చిత్తూరుజిల్లారాజకీయాలలో శ్రీ అమరనాథరెడ్డికి దాసుకు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే వైరం వుంది. ఎన్నికలసమయంలో ప్రత్యర్థి పి.సి.సి. అధ్యక్షుడుగా వుండేవారు. శ్రీ ప్రభాకరరావు పి.సి.సి. అధ్యక్షుడుగా వున్నపుడు శ్రీ దాసును పార్టీనుంచి సస్పెండ్ చేశారు. అప్పటి ... పి.సి.సి. అధ్యక్షపదవిలో మార్పు తేవాలని వారు పట్టుబట్టారు. ... శ్రీమతి ఇందిరాగాంధీకి చెప్పారట.

రెండు నెలలకే, ... చేసి పి.సి.సి. అధ్యక్షుని మార్పునకు ...

—కొరకు 7 వ పేజీలో

ప్రత్యర్థులతో ముఖ్యమంత్రి ప్రచ్ఛన్నయుద్ధం ఆరంభం!

అయితే చివరినిమిషంలో అధిష్ఠానవర్గం అభిలంపులో హఠాత్తుగా బ్రేకుపడింది. నాలుగురాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడితేకాని ఇండి మళ్ళీ కదలదేమోనన్న అభిప్రాయం వుంది.

మంత్రివర్గంనుంచి కొందర్ని తొలగించి తనవాళ్లను వేసుకోవాలన్న ముఖ్యమంత్రి ప్రయత్నం నెరవేర్తుందా?

★ కొందరు సీనియర్ మంత్రులను అదుపులో పెట్టాలని ముఖ్యమంత్రి ఆలోచన!

అయితే మంత్రివర్గ విస్తరణ విషయంలో ముఖ్యమంత్రి శ్రీ వెంకట్రామ్ వాస్తవంగా ఏమికోరుకుంటున్నాడు? కొందరు మాజీమంత్రులను మంత్రిమండలిలో చేర్చుకోవాలని ఆయన అనుకోవడం నిజమేకావచ్చు. కొత్తవారికి, బలహీన వర్గాలకు, మైనారిటీలకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలనికూడా ...

...రని తాజావర్తమానం.

మంత్రివర్గంలో కొందరు కొత్తవారిని చేర్చుకోవడంతోపాటు, కొందరుమంత్రుల తొలగింపు జరుగుతుందని ఇదివరకే వూహాగానాలు వున్నాయి. ఈవిషయాన్ని ముఖ్యమంత్రికూడా స్వయంగా బలపరచారు. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే విషయం తేల్చకుని "ఎన్నికల మంత్రివర్గాన్ని" ఏర్పాటు చేసుకోవలెనంటిగా ముఖ్యమంత్రి సన్నిహితమిత్రులు ఆయనకు సలహా ఇస్తున్నారు. "ఎన్నికల మంత్రివర్గం" అంటే వీరి వుద్దేశం ఆయా జిల్లాలలో పలుకుబడికలిగిన పెద్దలతో, అన్నివర్గాలకు ప్రాతినిధ్యంతో పెద్ద మంత్రివర్గం ఏర్పాటుచేయడమన్నమాట. నాలుగురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు కాంగ్రెసు (ఇ) కి అనుకూలంగా వుంటే, అక్టోబరులోనే ఆంధ్రప్రదేశ్‌కు ఎన్నికలు రావచ్చుననే ఒక వూహాగానం వుంది. ఇందులో ఏదైనా పనకరుకపోతే, తప్పకుండా మంత్రివర్గ విస్తరణ ఆలస్యం అవుతుంది. హడావుడిగా మంత్రివర్గంలో మార్పు చేర్పులు చేయకుండా ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నింపాదిగా మార్పుచేర్పులు చేయాలని అధిష్ఠానవర్గం ముఖ్యమంత్రిని ఆదేశించే అవకాశం వుంది.

అంతేకాకుండా, కొందరు సీనియర్ మంత్రుల విషయంలో ముఖ్యమంత్రి వైఖరి కూడా మంత్రివర్గ విస్తరణను ఆలస్యంచేసే అవకాశం వుంది. కొందరు సీనియర్ మంత్రుల విషయంలో ముఖ్యమంత్రికి జడుపువుంది వారిని ఏదోవిధంగా లొంగదీయాలన్నకోర్కె ఆయనకు వుంది. క్రమంగా ఆమంత్రులబలాన్నితగ్గించాలని ఆయన అభిప్రాయం. ఆయన సలహాదారులు కూడ ఈవిషయంలో ఆయనపై గట్టిఒత్తిడి తెస్తున్నారు. కొందరు పలుకుబడి కలిగిన మంత్రులకు రెండు, మూడు కూడ ముఖ్యమైన పోర్టుఫోలియోలు వున్నాయి. వీరిలో ఒకరికి ... విషయంలో పరిపాలనావిషయంలో ముఖ్యమంత్రి కంటే వీరిస్థాయి పెద్దదిగ వుంది. ఇది ముఖ్యమంత్రికి సంకటంగ వుంది. వారిని



ప్రత్యర్థుల ప్రాబల్యం తగ్గించడమెట్లా?

వాలని ముఖ్యమంత్రి తాపత్రయపడుతున్నారు. ఈ విషయంలో ఆయన క్రమంగా అధిష్ఠానవర్గం అనుమతి పొందడానికి ప్రయత్నిస్తున్నారు. అటువంటి అనుజ్ఞ అధిష్ఠానవర్గంనుంచి వచ్చేవరకు మంత్రివర్గంలో మార్పులు ఆగే అవకాశం వుంది.

వెంకట్రామ్ ప్రభుత్వం పనిచేస్తున్న తీరును గురించి ఇటీవల ఢిల్లీవెళ్లిన కొందరు రాష్ట్రపెద్దలకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వాకబుచేసినట్టు తెలిసింది. దీనిని అవకాశంగా తీసుకొని వెంకట్రామ్‌కు మింగుడుపడకుండా వున్న కొందరు మంత్రులు "బాసిజం" గురించి అధిష్ఠానవర్గానికి ఫిర్యాదులు చేయుస్తున్నట్టుకూడ తెలిసింది. ముఖ్యమంత్రికి ఆయన రాజకీయ ప్రత్యర్థులకు ప్రస్తుతం 'ప్రచ్ఛన్న యుద్ధం' సాగుతున్నది.

ఇ.పి.సి.సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ చిత్తూరు దాసు విషయంలో ప్రచ్ఛన్నం ఏమీలేదు. కేంద్రమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అనుచరులు పేరుపడిన సహకారశాఖమంత్రి శ్రీ అమరనాథరెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ కోన ప్రభాకరరావు, ఖనిజమంత్రి శ్రీ సి. జగన్నాథరావు ప్రభృతులు శ్రీ దాసును ఆ పదవినుంచి తొలగించాలని బాహాటంగానే ఉద్యమం ప్రారంభించారు. విచిత్రం ఏమిటంటే శ్రీ దాసు, తానుకూడ శ్రీ పి.వి. అనుచరుడనే అంటారు. మరి ఒకేగ్రూపులో ఈతగాదాల అర్థం ఏమిటో అంతుబట్టడం లేదు.

విద్యావంతులైన నిరుద్యోగ
గ్రామీణ యువకులకు

స్వయం ఉపాధి కల్పనావకాశము

1. పదవ తరగతి విద్యా పరిజ్ఞానం
2. మీ గ్రామం మరియు పరిసర గ్రామాల్లో దాదాపు 60 శాతం వ్యక్తులతో పరిచయం
3. గ్రామ రాజకీయములతో సంబంధంలేని నడవడి.
4. క్రమమైన విధానంలో సంపాదనపట్ల ఆసక్తి.
5. కించిత్ వ్యాపార పరిజ్ఞానంతోపాటు కార్యసాధనకు ఉపకరించే మాటకారి తనం
6. చేపట్టిన వృత్తిపట్ల గౌరవము, ఆరాధన.
7. మచ్చలేని వ్యక్తిత్వం, అచంచల ఆత్మవిశ్వాసం.

పై సప్త లక్షణాలను కలిగి వున్నట్టయితే మీకు ప్రతిమాసం ఉపాధి వేతనం, నిర్వహణా సామర్థ్యాన్ని బట్టి అదనపు ఆర్థిక సదుపాయములు, టెలిఫోన్, గ్రామీణ కార్యాలయం తదితర సౌకర్యములు కల్పించబడుతాయి.

తదితర వివరములకు, దరఖాస్తులకు యీ క్రింది చిరునామాకు వ్రాయండి లేదా సంప్రదించండి.

హరిణి
మార్కెటింగ్ కాంప్లెక్స్
19-C, ట్రంక్‌రోడ్, నెల్లూరు-524 001
(ఆంధ్రా బ్యాంక్ ఆవరణలో)

పై అవకాశం గ్రామీణ యువకులకు మాత్రమే

JHANSI 11-82

జమీన్‌రైతు

21-5-1982. దుందుభి వైశాఖ బహుళ త్రయోదశి శుక్రవారం

కనువిప్పు కావాలి!

మినీజనరల్ ఎన్నికలనడగిన నాలుగురాష్ట్రాల శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి; ఫలితాలుకూడా యిప్పుడిప్పుడే వెల్లడవుతున్నాయి. ఈ సంపాదకీయం రాసేసమయానికి అన్నిఫలితాలు పూర్తిగా తెలియకపోయినా, గాలి ఎటు వీస్తూందీ కొంతవరకు అర్థమవుతూంది.

కేరళలో కాంగ్రెస్ ఐ నాయకత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ విజయం సాధించగల్గింది. మొత్తం 140 స్థానాలకుగాను, యు. డి. ఎఫ్. కు 77 రాగా, మార్క్సిస్టు పార్టీ నాయకత్వంలోని లెఫ్టు డెమొక్రటిక్ ఫ్రంటుకు 63 స్థానాలు వచ్చాయి.

పశ్చిమ బెంగాల్‌లో మార్క్సిస్టుపార్టీ నాయకత్వంలోని వామపక్షకూటమి స్పష్టమైన ఆధిక్యంతో అధికారానికి రావడం ఖాయమని తేలిపోయింది. ఐతే ఇక్కడ కాంగ్రెస్ఐ పరిస్థితి మునుపటికంటే కాస్త మెరుగుకావచ్చు.

హర్యానాలో కాంగ్రెస్ఐ, లోక్‌దళ్ నువ్వా నేనా అనేట్టున్నాయి. కడకు ఏపార్టీకి స్పష్టమైన మెజారిటీ లభించకపోవచ్చు. హిమాచల్‌ప్రదేశ్ భారతీయ జనతాపార్టీ హస్తగతం కావడం నిస్సందేహమైంది.

మొత్తమ్మీద ఈ ఫలితాలను బట్టి వెంటనే ప్రజాభిప్రాయం, ప్రజాభిమానం ఎటు మొగ్గుతుందీ తేల్చిచెప్పడం కష్టమే కావచ్చు; కాని ఉత్తరాదిరాష్ట్రాలలో కాంగ్రెస్ ఐ హవా మునుపటిమోజు కొంతవరకుతగ్గినట్టే అనిపిస్తూంది. హర్యానా, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలలో కాంగ్రెస్ ఐ ఆశించినంత విజయాన్ని సాధించలేకపోయింది. కేరళలోకూడా కాంగ్రెస్‌ఐకిఅధికంగా లాభించిందేమీలేదు. నిజానికి మార్క్సిస్టుపార్టీతో పోల్చుకుంటే, కాంగ్రెస్ ఐకి వచ్చినస్థానాలు తక్కువే. ఐతే అంతోనితో చేయికలిపినందువల్ల, కేరళలో యు. డి. ఎఫ్. ఆధిక్యం సంపాదించుకోగల్గింది.

ఓటింగ్ సరళిని నిశితంగా విశ్లేషించనిదే ఇదమిత్థంగా చెప్పడం సాధ్యంకాదు. ఐతే మొత్తంమీద కేంద్రంలో రెండున్నరేళ్లుఅధికారంలోవున్న కాంగ్రెస్ ఐ ఈ ఎన్నికలలో అంతంతమాత్రమే ననిపించిందంటే, ఇందిరా పాలనమీద ప్రజలలో ఏర్పడుతున్న అయిష్టత, అసంతృప్తికి దీన్నికసూచనగా భావించవచ్చు.

ఈ ఫలితాలు ఇందిరా కాంగ్రెసుకు కనువిప్పుకావాలి. 'పనిచేసే ప్రభుత్వా'న్నిస్తానన్న ఇందిరాగాంధీ తనమాటను నిలబెట్టుకోలేకపోవడం ప్రజలలో నిరాశా నిస్పృహలకు కారణమవుతూంది. ఈ అవకాశాన్ని ప్రతిపక్షాలు - ముఖ్యంగా భారతీయ జనతాపార్టీ - ఉపయోగించుకొని, బలపడడానికి ప్రయత్నిస్తున్నాయి. ఉత్తరాది రాష్ట్రాలపరిస్థితి చూస్తుంటే, కొన్నేళ్ళకు ఆవి కుడిఎడమ పక్షాలమధ్య చీలిపోతాయా అనిపిస్తూంది.

ఈ మినీజనరల్‌ఎన్నికలలో కేరళలో మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని నెలకొల్పగల్గినంత మాత్రాన, ఇందిరా కాంగ్రెస్ ఘనవిజయం సాధించామని భావిస్తే, అది కేవలం భ్రమే అవుతుంది. ఈ ఎన్నికల్లో ఇందిరాకాంగ్రెస్ అనుకున్నంత, పొందవలసినంత విజయాన్ని సాధించలేకపోయినందుకు మౌలిక కారణాలను అన్వేషించాలి; వాటిని సమూలంగా సరిదిద్దడానికి ప్రయత్నించాలి. ఆ ఆత్మపరిశీలనకు ఈ ఎన్నికలు ఉపకరించాలని ఆశిస్తున్నాము.

BANK CLERKS

BSRB: 1567, SBI: 1365 POSTS

Staff Selection Commission

Classes by experts from: 27-5 82

Reserve your seat. Last year result 80%

Dr. Sarvepalli Radhakrishnan

COLLEGE OF COMMERCE

Karnala Street - Opp. Town Hall

NELLORE—1 Phone: 5199

మన ఎలక్షన్ కమిషన్ ప్రశంసనీయంగా ఉంది!

ఎన్నడైనా సాధారణ ఎన్నికలమాదిరి జరిగిన నాలుగురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు చాలా ప్రాధాన్యతేవుంది. రాజకీయ పార్టీలపట్ల ప్రజల విశ్వాసాన్ని ప్రతిఫలించే గీటురాయిగానే కాదు; దేశంలో ఎన్నికలవిధానం పనితీరును ప్రతిబింబించే విధంగాకూడాజరిగాయిఈఎన్నికలు.

ఎన్నికల ప్రకటన వెలువడిన నాటినుంచీ, ఎన్నికలకమీషన్ వ్యవహరించిన తీరు ప్రశంసింపదగినది. ఎన్నికలంటే, అదేదో ప్రభుత్వకార్యక్రమంగా, అధికారంలో వున్న పార్టీ ప్రయోజనాల కనుగుణంగా జరిగే వ్యవహారమనే అపోహ కొందరిలో వుండేది. ఎన్నికల సమయంలో సాధారణంగా అధికారపార్టీ మాటకే చెల్లుబడి అనే అపవాదుకూడా వినిపిస్తుండేది. ఈ ఎన్నికలు ఆ అపోహలను తొలగించినాయి.

ఎలక్షన్ కమీషన్ అంటే, ఓట్ల కాగితాలు, పెట్టెలు సరఫరాచేసే యంత్రాంగంగానే కాక, ఎన్నికల సక్రమనిర్వహణకు రాజకీయపార్టీలను అదుపులో పెట్టేందుకు,

జనవాణి

అవసరమైతే ప్రభుత్వాల మెడలుకూడా వంచేందుకు వినియోగపడడం, ప్రజాస్వామ్య మనుగడకు అత్యంతావశ్యకం. ఈ విధులన్నింటినీ మన ఎన్నికల కమీషన్ సంతృప్తికరంగా నిర్వహిస్తుంది. పశ్చిమబెంగాల్‌కు అదనపు పోలీసుబలగాలను పంపడమే కానివ్వండి; అధికార దుర్వినియోగాన్ని అరికట్టడమే కానివ్వండి; ఎన్నికలకు ఎలక్ట్రానిక్ పరికరాలు వినియోగించడంలో గానివ్వండి; అధికారం చిన్నగాకమొన్న జరిగిన గఢ్వాల్ ఉపఎన్నిక విషయంలో కానివ్వండి మన ఎన్నికల కమీషన్ వ్యవహరించిన తీరు అన్ని ప్రజాస్వామ్య దేశాలకు మార్గదర్శకంగా భావించాలి.

ఈ స్వయంప్రతిపత్తి ఇంకా వృద్ధి చెంది న్యాయవ్యవస్థనమూనాలో ఎలక్షన్ కమీషన్ రూపొందితే, దేశంలో ప్రజాస్వామ్యం స్థిరంగా నిలబడుతుంది.

మద్రాసు —ఆర్. వి రావు

మేము-మీరు

మెదడు - పొరపాటు

కవితా వర్కింగ్ హెూం ప్రారంభోత్సవ సభలో న్యూరోసర్జన్ డాక్టరు రామమూర్తిగారి ప్రసంగం రిపోర్టులో (మే,7) కొన్ని తప్పులు దొర్లాయి. తెలివైనవారి మెదడుకు, తెలివితక్కువవారిమెదడుకు మధ్యభేదంలేదనిరామమూర్తిగారనలేదు. అదిమనకింకా తెలియదు అన్నారు. అంటే ప్రస్తుతంవున్న విజ్ఞానంతో ఆ భేదం తేల్చిచెప్పలేమన్నమాట. ఈ విషయమై పరిశోధనచేసిన సైంటిస్టు ఆలేదనుకూడా, ఏమీతేల్చలేక నిస్పృహకులోనైనారన్నారు రామమూర్తి! తేడాలేదని తేల్చి చెప్పినట్లు డాక్టరుగారు చెప్పలేదు.

అలాగే పుట్టుకతో తెలివితక్కువవారు, తెలివిగలవారు వుంటారని ఆయనసలేమ, అనరు.

ఇ. ఇ. జి. మెదడులో భౌతికంగా సంభవించే వ్యాధుల నిర్ధారణకు ఉపకరిస్తుంది. మానసికరోగ నిర్ణయంలో కాదు. ఈ రెండింటికీ నిర్దిష్టమైన తేడా వుంది.

—డాక్టర్ ఇ. రాజగోపాలరెడ్డి

నెల్లూరు

మరచిపోయిన పద్యం

బోయి భీమన్న పోతన స్తవం (ఏప్రెల్.23) అద్భుతంగావుంది. తన్మయుడై వ్రాసినట్లున్నారు.

ఇంకొక పద్యాన్ని ఆయన స్పృశించలేదు. లోకములన్నియున్ ఘడియలోన జయించిన వాడవింద్రియానీకము జిత్తమున్ గెలువనేరవు; నిన్ను నిబద్ధు జేయుమీ భీకర శత్రులారువురబ్రభిన్నుల జేయుము; ప్రాణికోటిలో నీకు విరోధిలేడొకడు నేర్పుగ జూడుము, దానవేశ్వరా!

దీనినికూడా పద్యప్రవద్ధతో నేటికి అన్వయించి భీమన్నగారు వ్రాసివుంటే ఇంకా బాగావుండేది.

హైదరాబాదు

—చండి జగన్నాథం

చేతకానివాళ్లమా ?

డిగ్రీపై కలియర్ ప్రశ్నాపత్రాల అవకతవకలు గురించి బాగానే (మే,7) రాశారు. ఈ విషయమై మా ప్రిన్సిపాల్ విశ్వవిద్యాలయంవారిని సంప్రదించడానికి వెళ్లా

—కొరవ 11 పేజీలో

మంచి మాగాణీ అమ్మకము

గూడూరులో 25 ఎకరముల మంచి మాగాణి భూమి అమ్మబడును.

వివరములకు :

దొడ్ల సుకుమార్‌రెడ్డి

సొసైటీ కాలనీ, గూడూరు.

రాశి సిమెంటు

నాణ్యతకు

తూకమునకు

గట్టి తనానికి

పేరొందినది.

రాశి అంటే నిండు బస్తా అని అర్థం

నెల్లూరులో దొరుకు చోటు : ఫోన్: 4343

16/118, పొగతోట - నెల్లూరు-524 001.

పన్నెండేళ్ళుగా విద్యాప్రగతికి అంకితమైన సంస్థ

ఉత్తమ శిక్షణకు ఉజ్వల భవిష్యత్తుకు

నిలయమైన ఉత్తమ సంస్థ

మా

శ్రీ శారదా ఇంగ్లీషు మీడియం స్కూల్

(ప్రభుత్వముచే గుర్తింపబడిన సంస్థ)

పప్పులవీధి - నెల్లూరు. Phone: 4916

సాంస్కృతిక కార్యక్రమాల శిక్షణ

సంస్కారయుతమైన పర్యవేక్షణ

ఇవే మా కాన్వెంటుకు ఆభరణాలు

"L. K. G. నుండి VII వరకు"

అడ్మిషన్లు జరుగుచున్నవి. కొద్ది సీట్లు మాత్రమే

వివరములకు :

G. Krishnaveni,

కరెస్పాండెంటు.

ఆరంగేట్రంతోనే ప్రతిభ ప్రదర్శించిన చిరునర్తకి ఉమాముద్దుబాల



ఉమాముద్దుబాల... పేరు యెంత ముద్దుగా, తేటతెలుగుతేనె లూరుతుందో, ఆమె నాట్యంకూడా అంత ముచ్చటగా, నవరసాలొలుకుతూంది. మొన్న 7 తేది నెల్లూరు పురమందిరంలో ఆరంగేట్రం (రంగప్రవేశం) జరుపుకొన్న ఈ చిరు నర్తకి, నాట్యంలోకూడా ముద్దుబాలే!

పన్నెండేళ్ళ వయస్సులోనే కుమారి ఉమాముద్దుబాల అంతచక్కగా ఆరంగేట్రం చేయగల్గడం నిజంగా ఆశ్చర్యమే! ఆమె భరతనాట్యం నేర్చుకోవడం మొదలు పెట్టి యింకా రెండుసంవత్సరాలైనా కాలేదు. ఎందరికో నాట్య విద్యాభ్యాసం చేయించిన నాట్యాచార్యుడు శ్రీ కోట సుబ్రహ్మణ్యశాస్త్రి ఈమెను గురువు. గౌరవరంవాసి, ప్రస్తుతం హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్ డాక్టరు శ్రీ అంకిరెడ్డి కుమార్తె ఈమె. గురువు కృషి, తండ్రి పట్టుదల-రెండింటికీ ఆమె ప్రతిభతోడయింది. అందువల్లనే ఆమె అంత ప్రశంసనీయంగా రంగప్రవేశం చేయగల్గింది.

సాధారణంగా ఆరంగేట్రంలో నాలు గైదు నాట్యాంశాలను మించి ఎవరూ చేయరు. తొలిప్రదర్శనకదా; ఏ నాలు గైదో బాగానేర్చుకొని ప్రదర్శించి, బాగు న్నాయనిపించుకోవడం ఆనవాయితీ. కాని ఉమా ముద్దుబాల ఆరంగేట్రంలోనే దాదాపు పది ప్రదర్శనలిచ్చింది. రంగ పూజ, అలరిప్పు, జతిస్వరం, శబ్దం, కీర్తన, వర్ణం, పదం, జావళి, తిల్లానాలలో భరతనాట్యం వైవిధ్యాన్నంతటినీ ప్రదర్శించేట్టు చేయగల్గింది. ... అంగికాభినయం...

గోరంతదీపం

చక్కగాచేస్తుంది. ... వర్ణం, రాధాకృష్ణుల ... చేసిన తొలి ప్రదర్శనే ... తొట్రుపాటు, తడబాటులేకుండా చక్కగా ...

—కారవ 11 పేజీ

శీలం లోపించడం వల్లనే మనం లోకువైపోయాము!

చుండి జగన్నాథం

మనకూ చైనాకూగల సరిహద్దు సమస్యలు, మనకూ పాకిస్తానీయులకు మధ్యతలెత్తినపడిన నిర్మూర్తనంది ప్రతి పాదనకు సంబంధించిన చిక్కులు, ఈశాన్యాన మనకు రష్యా-చైనాల పేచీలు, చైనా-టిబెట్ పేచీ, అమెరికా - రష్యాల వాదోపవాదాలు, ఫాక్‌లాండ్ పోరు, ఇరాక్-ఇరాన్ గడబిడ, ఇరాన్‌లో ఇంకా అంతంగాని ఉన్మాదం వగైరా-వగైరా అంశాలన్నీ సహజమైనవికావు. కృత్రిమమైనవి. పెద్దగ్రామ్యంలో చెప్పవలెనంటే ఒక అమ్మా-అబ్బకు పుట్టినవికావు!

మొదట మన సమస్యలసంగతి చర్చిద్దాం. మనం బలపడితే అవి సమసి పోతవి. మనం స్వాతంత్ర్యంకోసం పోరాడినాము. ప్రథమస్వాతంత్ర్యయుద్ధపు 125వ వార్షికోత్సవాన్ని జరుపుకున్నాము. స్వరాజ్యం వచ్చినతర్వాత ... మన కార్యాలను ప్రారంభాము. కాని, చిర కాలం ... Character ... ఎక్కడా కనిపించని స్థితిని అందరం సృష్టించుకున్నాము. ఈ ... ముందు అమన కార్యాలన్నీ దిగదుడుపేననుకోండి.

అందువలన, అందరంకలిసి, ఏక జాతీయభావంతో సర్వమతవాదాన్ని (సోష లిజం, డెమాక్రసీ, సెక్యులరిజం వర్ధిల్లే దేశాన్ని) నిర్మాణం చేసుకోగలిగితే ఎవరి వారు ... జాగ్రత్తగా మాట్లాడు తారు. సంచరిస్తారు. చైనా-పాక్ ఈశాన్య సమస్యలు త్వరలో పరిష్కారంకాగలవు మన అనైక్యతవలన పూర్వం పరాయి గుంపులువచ్చి దేశంమీదపడిన సంగతిని మన ప్రధానమంత్రి సమయానికే మనకు జ్ఞాపకంచేసింది. అపాఠాన్ని నేర్చుకొని మనమంతరం మళ్ళీ దేశంకోసం త్యాగాలు చేసేమార్గాన్ని అవలంబించకపోతే చిక్కులు మనకు ఎక్కువవుతవిగాని తక్కువకావు.

ఇక రష్యా-చైనాల పేచీ భర్తృహరి వర్ణించినట్లు 'జ్ఞాతిర్హుతాశనుండు' అని రుజువు చేస్తున్నది. జ్ఞాతి అనగా దాయాది హుతాశనుండు అనగా అగ్నిహోత్రుడు. ఇది ఇద్దరిదీ ఎరటి తత్వమే లోకంలో ... ద్వారా మానవులను ఉత్తమోత్తమ శ్రేణికి తీసుకపోవలెననే లక్ష్యంతో ఆ తత్వం వ్యాపించింది. కడకు ... రాజ్యాలు రెండూ (...) పోట్లాడుకుంటున్నాయి. ఎవరి ... ప్రదర్శించే రోజులు గతించినవి. వచ్చి ... అమెరికాలో ... తమలో తాము కలియరెరు! ఇదీ ... మహా తత్వం. ... అభ్యసించిన ఫలితం. ఈ ఘటన ... మనకు పాఠాన్ని చెప్పుతున్నది.

* * *

చైనా-టిబెట్ పేచీ అతివిచిత్రమైనది. బౌద్ధం, కమ్యూనిజం కలహించవలసిన పనిలేదు. ... (...) సంప్రదాయం పోవలెనంటే, బౌద్ధులలోని సంక్షేత్రదే దానికి పూనుకోవలెను బెలుపలి నుంచి ప్రవేశానుసృను సహించరు. తమ్ము తాము సజీవంగా దహించుకుని అత్మ త్యాగమైనా చేస్తారుగాని లొంగరు. కార్ల్ మార్క్స్ సూత్రం ... కమ్యూనిస్టు రాజ్యం శతవిధాలప్రయత్నిస్తున్నది. ఒక లామా కొంతవరకు సమాధానపడి నాడు. ఇంకొకరికి ఇంకా తృప్తికలగలేదు. కాని, త్వరలో ఏదోవిధాన రాజీ జరుగు తుంది. ఎందుకంటే టిబెట్ బౌద్ధుల అంటో ... రష్యనులు ప్రోత్సాహిస్తు న్నారు. తమ ... టిబెట్ ... రష్యాలో అధికార్లు నాస్తికులైనా, ... వాసనలు గలవారు ... మూలకు పోలేదు ...

—కారవ 11 వ పేజీ

Grams : 'SCIENCETEC' Phone : 47 KOTA

NBKR INSTITUTE OF SCIENCE & TECHNOLOGY
VIDYANAGAR-524 413, NELLORE DT. A. P.

ADMISSION TO

B. Tech.

COURSES : 1982 – 83

Applications are invited for admission into I year of the 4-Year B. TECH. Degree Courses in the following branches

CIVIL ENGINEERING
MECHANICAL ENGINEERING
ELECTRICAL & ELECTRONICS ENGINEERING
ELECTRONICS & COMMUNICATION ENGINEERING

Prescribed Application Forms together with prospectus can be obtained from the Principal of the Institute on payment of Rs. 20/- by cash or by sending Demand Draft drawn on State Bank of India, Vidyanagar (Vakadu) or Indian Postal Order payable at Vidyanagar Post Office in favour of "N. B. K. R. Institute of Science & Technology, Vidyanagar" together with a self - addressed envelope (25 Cms. x 10 Cms.) with postage of Rs. 1-30.

Candidates who have passed or who have appeared for the 2-Year Intermediate Examination conducted by the Board of Intermediate Education, Andhra Pradesh, with Mathematics, Physics & Chemistry as optional subjects or any other examination recognised as equivalent thereto are elegible to apply.

Last date for the receipt of filledin application is 14 th July, 1982. Candidates can register their applications from 1—6—1982.

The Institute is affiliated to Sri Venkateswara University, Tirupati. Hostel facilities are available on the Campus.

PRINCIPAL

నాయుడుపేట గ్రామపంచాయితి

యాలము మరియు టెండరునోటీసు

ఆర్. ఓ. సి. నెం. 102/82-ఎ-1 తే 13-5-82 ది

నెల్లూరుజిల్లా, నాయుడుపేటతాలూకా, నాయుడుపేట గ్రామపంచాయితీ వారు తే 25-5-82 ది మంగళవారం ఉదయం ఈ దిగువ కనుపరచిన వేలములు ఉదయం 10 గంటలనుండి జరిపెదరు. మరియు తే 26-5-82 ది బుధవారం ఉదయం 11 గంటలవరకు ఈ క్రింద కనుపరచిన వస్తువుల సప్లయిచేయుటకు సీల్డుటెండర్లు కోరబడినవి. టెండర్లు అదేదినము ఉదయము 11-30 గంటలకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. యాలములలో పాల్గొనదలచినవారు మరియు వస్తువులు సప్లయిచేయదలచినవారు నిర్ణయించిన ధరావత్తు రొక్కరూపమున చెల్లించి పాల్గొనవలయును. షరతులు వివరములు ఆఫీసు పనివేయుకాలములో విచారించి తెలుసుకొనవచ్చును.

(1) యాలములు తే 25-5-82 ది మంగళవారం ఉదయం 10 గంటల నుండి జరుపబడును.

వ. నెం.	యాలము వివరము	ధరావత్తు
1)	కంపోస్టుయార్డులోని ఎరువును యాలమువేయుట. ప్లాటు 1-8 (కంపోస్టుయార్డువద్ద ఉదయం 10 గంటలనుండిజరుపబడును)	50-00
2)	పాత. దినవారపత్రికలు వేలమువేయుట- (పంచాయతీ కార్యాలయమువద్ద సాయంత్రం 4 గంటలకు)	50-00

2) వస్తువులు సప్లయిచేయుటకు దాఖలుచేయవలసిన టెండరు తే 26-5-82 బుధవారం ఉదయం 11 గంటలవరకు.

వ. నెం.	వస్తువుల సప్లయి వివరము	ధరావత్తు
1)	1982-83 సంవత్సరమునకు లైటింగుసామానులు సప్లయి చేయుటకు (ఫిలిప్సు, క్రాంప్టన్, మైసూరు కంపెనీవారివిగా వుండవలెను. మరియు లైటింగుసామానులు తయారుచేయు కంపెనీలనుండిగాని లేదా వారి అధీకృతముపొందిన డిస్ట్రిబ్యూటర్ల నుండిగాని) టెండర్లు కోరబడినవి.	100-00
2)	4' ట్యూబ్‌లైటు ఫిక్చర్లు సప్లయిచేయుట-	150-00
3)	ట్యూబ్‌లైటు ఫిక్చర్లు బిగించుటకుగాను అవసరమైన క్లాంపులు పైపు బోల్టు, నట్లు, వైరు వగైరా సప్లయిచేయుట-	75-00
4)	1982-83 సంవత్సరమునకు మంచినీటిసరఫరాకు కావలసిన సామానులు సప్లయిచేయుట.	75-00
5)	1982-83 సంవత్సరమునకు పంచాయతి సిబ్బంది యూనిఫారములకుగాను కావలసిన ఖాకీగుడ్డ మరియు ఇతరములు సప్లయిచేయుట-	50-00
6)	1982-83 సంవత్సరమునకు పంచాయతి సిబ్బందికి కావలసిన పాదరక్షలు సప్లయిచేయుట-	20-00
7)	1982-83 సంవత్సరమునకు కావలసిన స్టేషనరీ సామానులు సప్లయిచేయుట-	50-00
8)	1982-83 సంవత్సరమునకు కావలసిన పబ్లికు హెల్త్ సామానులు సప్లయిచేయుట-	25-00
9)	1982-83 సంవత్సరమునకు ఫినాయిల్, బ్లీచింగ్ పౌడరు సప్లయిచేయుట-	30-00
10)	1982-83 సంవత్సరమునకు పంచాయతి ఎద్దులకుగాను కావలసిన ఎండుగడ్డి, తవుడునన్న సప్లయిచేయుట-	25-00
11)	500-19 వస్‌లవ్ ట్యూబులు సప్లయిచేయుట-	50-00
12)	కొబ్బరిసూని (అగ్‌మార్కు)501బారుసోపులుసప్లయిచేయుట	20-00

బి. రమణయ్య
కార్యనిర్వహణాధికారి, నాయుడుపేట గ్రామపంచాయతి

వేమన ఆలయం అన్నారు, విజ్ఞానకేంద్రం అన్నారు-
అంతా ఆరంభశూరత్వంకాగా- కథకు మిగిలింది....

వేమనకు రెండో సమాధి

తమిళులకు ఒక తిరువళ్ళువరులాగా, కన్నడిగులకు ఒక సర్వజ్ఞులాగా, 'జాతీయ కవి' అని చెప్పుకొని గర్వించడానికి తెలుగువారికి ఒక వేమన్న వున్నాడు. మరాఠ్వాడలో ప్రభుత్వ లభ్యంపైనా, ...తిరువళ్ళువర్‌ సంతరాడు; వివలదు మద్రాసులో తిరువళ్ళువర్‌కు ...రూపాయలతో ఒక 'కూటం' ...ంది. అలాగే కంబరామాయణ కర్త 'కంబన్‌' పేరుతో కూడా ఒక ...లం వెలిసింది. ఇక కర్నాటకలో 'సర్వజ్ఞ' ...కూడా ప్రభుత్వంవారి సముచిత సత్కారా ...లను అందుకొంటూనే వున్నాడు. మరి మన తెలుగు ప్రభుత్వం వేమన్నకు ఏమి చేసింది? తెలుగుదేశం పొలిమేరలుదాటి జాతీయంగానేగాక అంతర్జాతీయంగాకూడా పేరు తెచ్చుకొన్న ప్రాచీన తెలుగుకవి వేమన్న ఒక్కడే! ఈరోజున ఒక అంతర్జాతీయ సంస్థ అయిన యునెస్కో వారు కాలిఫోర్నియాలోని ఒక తెలుగుప్రొఫెసర్‌-డాక్టర్‌ జె. ఎస్‌. ఆర్‌. ఎల్‌. నారాయణమూర్తిగారిచేత వేమన పద్యాలను ఇంగ్లీషులోకి మార్పిడి చేయిస్తూ వున్నారంటే- అది తెలుగువారికి గౌరవంకాదా?

మరి ఇంతగా 'రవ్వ' గెలిచిన ప్రజాకవి వేమనకు సొంత ఇంటిలో ఎందుకింత చిన్నచూపు? వేమన విషయంలో అన్నింటిలోలాగే ఆరంభ శూరత్వం చూపించి ఎవరకు అసమర్థులుగా మిగిలిపోయాం మనం! వేమన్నకు తెలుగు ప్రభువులు కట్టించబోయిన "గవర్నమెంటు గుడి"

తిరుమూరు
సుధాకరరెడ్డి

పునాదులలోనే కూలిపోయింది. ఆ విషాద నాటకంలో మొదటి అధ్యాయం.....

చెన్నారెడ్డితో మొదలు

పెద్రి వేమన్నపై ఆంధ్రప్రదేశ్‌ ప్రభుత్వంవారి చూపు పడటం అప్పటి ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డితోనే! 1980 మార్చి 20 తేదిన వారు అనంతపురంజిల్లాలో పర్యటిస్తూ కటారుపల్లెకు వెళ్లారు. అక్కడ వేమనగారిదని చెప్పిందుతున్న 'జీవసమాధి'ని చూశారు. అంతే ఆ మరుక్షణంలో వేమన్నగారి వారిని విలువైనా అవహించివేసింది వేమన్నను కొత్తగా 'డిస్కవర్‌' చేసినంత ఆర్భాటం సాగించారు శ్రీ చెన్నారెడ్డి వేమన మన మహాకవి అన్నారు. తెలుగు ప్రజలూ, ప్రభుత్వమూ వారికి 'జేజేలు' పలకాలన్నారు. వేమన్నను పైకి లేపడానికి పథకం ఒకటి కావాలన్నారు. అంతే! రాజా తలచుకుంటే- అన్నట్లుగా క్షణాల మీద ఒక పంచవర్ష ప్రణాళిక తయారయిపోయింది! లక్షల ఖర్చుతో వేమన సమాధిని ఒక పవిత్ర ఆలయంగానూ కటారుపల్లిని ఒక యాత్రాస్థలిగా మార్చివేసేందుకు రంగం సిద్ధమైపోయింది. రాష్ట్ర దేవాదాయశాఖకు ఈ 'పుణ్య' కార్యాన్ని అప్పగించారు. రాష్ట్రదేవత్తైన రాసులు మింగవా? అంటూ ఆక్షేపించిన పాపాలకి కాలేలు మానవత్వం మూర్తీభవించిన వేమన్ననుకూడా ఒక 'రాతి దేవుడు'గా మార్చివేసేందుకు దేవాదాయశాఖ పనుంబిగించింది!

విజ్ఞానకేంద్రంకూడా!

దేవాదాయశాఖ చూరుకిందే యోగి వేమన విజ్ఞానకేంద్రం ఒకటి పెట్టాలను

—కొరవ 10వ పేజిలో

ఆత్మకూరు తాలూకాలో అధ్వాన్నంగావున్న మంచినీటి పథకాలు!

మంచినీటికరువు తీర్చడానికి కంకణం కట్టుకున్నాం. మాసాలు మెరికెగాం అని మంత్రిపుంగవులు పదేపదే ఢంకా బజాయిస్తుంటే విన వేడుకగానే వుంటుంది. ఐతే వరదు విలకపడుకులతో ప్రవాహం తీరదుకదా? గ్రామీణ ప్రాంతంలో మంచి నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి లక్షలు, కోట్లు మంచినీళ్ళలాదిరి ఖర్చుచేస్తున్నామని ఏలినవారు అదిపనిగా ఊరగూదుతుంటే, మన కోట్లు నీరుగారిపోతుందేగాని, బావుల్లో, చెరువుల్లో మాత్రం నీరూరడంలేదు.

నెల్లూరుజిల్లాలో మంచినీటికరువులేదు, అందరూ 'సుజలాం సుఫలాం మలయజ శీతలాం' అంటూ సుఖంగా బ్రతికేస్తున్నారు పొమ్మని ప్రభువులేట్యలంటున్నా, మరొకవైపు పల్లెల్లో మంచినీళ్ళకరువు రోజురోజుకూ పెరిగిపోతూంది. ఇతర తాలూకాలసంగతి అటుంచండి; ఉదయగిరి తాలూకాలో మంచినీటిఎద్దడి చాలా తీవ్రంగావుందని శాసనసభ్యుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు తెలియజేస్తున్నారు. తాలూకాలోని పలుగ్రామాలలో చెరువులు పొత్తుగా ఎండిపోయాయని, బావులు అడుగంటి పోయాయని ఆయనంటున్నారు. తాలూకా అంతా తిరిగిచూసిన తర్వాత ఆయన ఈపరిస్థితినివివరించారు. ఉదయగిరిలో ఒక్కరిగ్గునగ్రామం పరిశీలిస్తాంకా: తూర్పుచెన్నంపల్లెలో ఉప్పునీరు త్రాగుతున్నారట. వింజమూరు తాలూకాలో కూడా పరిస్థితి దారుణంగావుందని; యీ రెండుతాలూకాలలో కనీసం వంద బోరింగ్‌ బావులైనా వేయించాలని ఆయన కోరుతున్నాడు.

ఇకపోతే, జిల్లాలో రక్షిత మంచినీటి పథకం కథాకమామీషు- సర్కారువారి లెక్కలప్రకారం జిల్లాలో దాదాపు 80 గ్రామాలలో రక్షిత మంచినీటిపథకాలుండాలి. 1974 నుంచి 80 దాకా మొత్తం 63 పథకాలు మంజూరయ్యాయని; అందుకు ప్రభుత్వం కోటి 67 లక్షలు మంజూరుచేసిందని; ఐతే ఇప్పటికి వాటిలో 65 లక్షలతో 28 పథకాలు మాత్రం పూర్తయ్యాయని ప్రభుత్వం చెప్పుకొంటూంది. ఇదిగాక, ఏటికంటే ముందే జిల్లాలో పెద్దెత్తున్న 50 పథకాలున్నాయని వారంటారు.

ఐతే ఇప్పటి కాగితాలమీద వుండ వచ్చునేమోగాని. కొళాయిల రూపంలో మాత్రంలేవు. ఉదాహరణకు ఆత్మకూరు తాలూకానే తీసుకుందాం

ఆత్మకూరు తాలూకాలో మొత్తం ఐదు గ్రామాల్లో కొళాయిలద్వారా నీరు సరఫరా అవుతున్నట్లు సర్కారువారి సమాచారం.

నీళ్లు.. నీళ్లు...!

ఐతే తీరా ఆత్మకూరువెళ్లి విచారిస్తే, ఆ అయిదింట్లో ఒక్కటంటే ఒక్కటిమాత్రం బాగుంది; ఇంకొకటి బొటాబొటిగా వుందని తేలింది; మిగిలినమూడూ నిరుపయోగంగా పడివున్నాయి.

ఆత్మకూరులో 1972లో 18 లక్షలతో మంచినీటి పథకం ప్రారంభించి. ఎనిమిదేళ్ళ తర్వాత 1980కి పూర్తి చేశారు నిండు దానికేదో జబ్బుచేసింది; అంతే, ఆరునెలలు మూలపడింది. మళ్ళీ మొన్న ఏప్రెల్‌నుంచి కొళాయిలు పని చేస్తూంది- గడ్డిలో మెల్ల అన్నట్లు.

కోలగట్లలో ఒకటిన్నరలక్షతో 1980లో మంచినీటిపథకం మొదలు పెట్టారు. పెన్నలో బావి త్రవ్వి, ఊళ్లోకి పైపులువేశారు. పైపులు ఒక్క వీధికి మాత్రమే వున్నాయి; హరిజనవాడకు లేవని అప్పట్లో గొడవైపోయింది. ఇటీవల ఏప్రిల్‌లో హరిజనవాడకుకూడా పైపులు వేయించి, ప్రారంభించారు.

ఈరెండూతప్ప. మిగిలినమూడూ శ్రద్ధ లేదుగ. మహిమలూరులో లక్షాఎల్లరతో మంచినీటిపథకం ప్రారంభిస్తే, ఆడబ్బు ఎంచి పెట్టోపేసిపెట్టయింది బావిలో నీరు చాలవు; ట్యాంకుకు అందవు. కొళాయిలు అలంకారప్రాయమేగానీ బొట్టునీళ్ళరావు.

రాజవోలులో లక్షా 40 వేల ఖర్చు

—కొరవ 12వ పేజిలో

ఆ చిరునవ్వు వెనక రహస్యం?

మంచి అలవాట్లు సురి! మహికో పరిశోధనలో పెంపొందించబడిన సంకర విత్తనాలే కావాలని కోరుకోవడంలాంటి అలవాట్లు, మహికో సంకర విత్తనాలతో పొలంనిండా పంటలు, జేబునిండా లాభాలు—నోటినిండా చిరునవ్వులు. మంచిలో మంచిది కొనండి—మహికో విత్తనాలు కొనండి.

ఉత్తమవిత్తనములు mahyco® విత్తనములు



తొందరగా పంటకు వచ్చే, ఎక్కువ పంటనిచ్చే, బాజ పట్టడం ఎదుర్కొ...
mahyco®
ఎమ్ బి ఎచ్-110
సంకర సజ్జలు

విప్లవాత్మకమైన ప్రత్తి పంటకోసం
mahyco®
ఎమ్ సి ఎచ్-1
ఎమ్ సి ఎచ్-11
సంకర ప్రత్తి

కేవలం 110 రోజుల్లో వచ్చే మంచి మొక్కజొన్న పంటకోసం
mahyco®
ఎమ్ ఎమ్ ఎచ్-1
సంకర మొక్కజొన్నలు

బ్రహ్మాండమైన జొన్న పంటకోసం
mahyco®
ఎమ్ ఎస్ ఎచ్-33
ఎమ్ ఎస్ ఎచ్-37
సంకర జొన్నలు.



మహారాష్ట్ర
హైబ్రిడ్ సీడ్స్
కం. లిమిటెడ్
పోస్టు బాక్సు నం. 27,
స్టేషన్ పబిల్ మార్గ్, జాల్నా-431 203

TOM & BAY-8001-TEL

వివేకానంద విద్యానికేతన్

(భారతీయ సంస్కృతీ విజ్ఞాన విద్యామందిర్)
(రెసిడెన్షియల్ స్కూల్)
కోవూరు : : నెల్లూరుజిల్లా

మీ పిల్లల సమగ్ర వికాసమునకై, ఉన్నత ప్రమాణములుగల విద్యాబోధనకై కోవూరునందు మీకు అతిచేరువలో అన్ని సదుపాయములతో అందుబాటులో నెలకొల్పబడిన రెసిడెన్షియల్ స్కూలు

సంస్కృతము, యోగాసనములు, ధ్యానము మరియు జాతీయ క్రీడలలో ప్రత్యేకమైన శిక్షణ

సీట్లు పరిమితం

ఏప్రెల్ 8 నుండి ప్రవేశములు ప్రారంభమైనవి

1 నుండి 7 తరగతుల వరకు ప్రవేశము

-కరెస్పాండెంట్

గ్రాడ్యుయేట్లు, లెక్కలు, ఇంగ్లీషు, బోధించు బి. ఇడి., టీచర్లు కావలెను. తమ అనుభవము తెల్పుతూ అప్లికేషన్ పెట్టుకొనగలరు

ఎవరీ గుండెలుతీసిన బంటు?

మన జిల్లానుంచి తమిళనాడుకు దొంగతనంగా ధాన్యం రవాణాచేసే బడావ్యాపారులు ఎంతగుండెలుతీసిన బంటులయ్యారో మొన్న 15 తేదీ భీములవారిపాలెం చెక్‌పోస్టు వద్ద జరిగిన సంఘటనను బట్టి తెలుసుకోవచ్చు.

భీములవారిపాలెం చెక్‌పోస్టు తడకు తమిళనాడు సరిహద్దుకు మధ్యనవుంది. మనజిల్లానుంచి తమిళనాడుకు వెళ్ళే లారీలకు చిట్టచివరి చెక్ పోస్టు అదే; అది దాటుకోగలిగితే ఇక అడ్డంకులు ఏమీ వుండవు. 15 తేది మధ్యాహ్నం 2 గంటలప్రాంతంలో నెల్లూరునుంచి ఒక లారీ తమిళనాడుకు ధాన్యాన్ని అక్రమంగా రవాణాచేయడానికి భీములవారి పాలెం చెక్‌పోస్టు దాటబోయింది. ఆరోజు చెక్‌పోస్టులో డెప్యూటి తాసిల్దారు శ్రీ ఎం.

భీములవారిపాలెం చెక్ పోస్టు అధికారులను అదరగొట్టి కాల్పులనుకూడా లెక్కచేయకుండా దౌర్జన్యంగా దొంగరవాణా లారీనిస్వాధీనం చేసుకున్నారు!

వెంకటస్వామి, విజిలెన్స్ కాపలావారు వున్నారు. వారు జీపులో వస్తుంటే ఎ.పి.డి. 2965 లారీ దాదాపు 80 బస్తాల ధాన్యంతో ఎదురుగా ఎదురైందట. జీపును అధికారులను చూస్తూనే, ప్రమాదాన్ని పసిగట్టి, లారీని దారిమళ్లించి దబాయించాడట డ్రైవరు. అధికారులంతటితో వదిలెయ్యకుండా జీపుతో లారీని వెంబడించారు. లారీ ప్రక్కదారి పట్టడంతో, జీపు ఆదారి వదిలేసి, హైవేకివెళ్లి, లారీ వచ్చి మెయిన్‌రోడ్డులో కలిసేచోటకాచేలు వేసి వున్నారట. లారీ రావటంతోనే గాలిలోకి తుపాకులుపేల్చి కొత్త భయానక వాతావరణం సృష్టించేసరికి, డ్రైవరు వగైరాలు, బతికుంటే బలుసాకు తినవచ్చనని, ప్రాణాలరచేతపట్టుకొని, కాలికి బుద్ధిచెప్పేసినట్టున్నారు.

తర్వాత అధికారులు ఆ లారీని స్వాధీనం చేసుకొని విజయగర్వంతో చెక్‌పోస్టుకు చేరారట ఐతే కథ అంతటితో కంచికిపోలేదు. లారీ చెక్‌పోస్టుకు చేరిన కాస్సేపటికే మరొక నాలుగు లారీలు దండుగా వచ్చిపడ్డాయి. ఈసారి లారీల్లో బస్తాలుకాదు, వస్తాదులున్నారు! దాదాపు వందమంది- వచ్చి చెక్ పోస్టు మీద పడ్డారట. చెక్‌పోస్టు సిబ్బంది చేతుల్లో తుపాకులైతే వున్నాయిగాని, వాటికి ఆ వస్తాదులందరు బెదరలేదు. బెదరనూలేదు. అప్పటికీ వెంకటస్వామి తెగించి, మరొకసారి గాలిలోకి కాల్పించాడట. ఐనా ప్రయోజనంలేకపోయింది. వచ్చిన దండు ధాన్యంలారీని అలాగ్గా చేజిక్కించుకొని, అవలీలగా దాటించుకపోయింది.

వెంకటస్వామి అసాధ్యుడుగానే వున్నాడు. జీపులో ఆ లారీల వెంటపడి కొంతదూరం వెళ్ళారట. ఐతే ట్రాఫిక్ రామందాడిలో అటకనుమరగై పోయిందట. అంతటితో యిక చేసేదేమీలేక ఆయన సిబ్బంది వెనుదిరిగివచ్చారట.

అక్రమ రవాణావ్యాపారులు ఎంతగా బరితెగించేసివున్నారో చూడండి. అధికారులు పట్టుకొన్న లారీని దౌర్జన్యంగా విడిపించుకపోవటమంటే ఎంతధైర్యమో. ఎంత దుస్సాహసమో ఊహించుకోవచ్చు

జిల్లావార్తలు

చెక్‌పోస్టుల్లో ఒక డెప్యూటి తాసిల్దారున్నూ, కొందరు కానిస్టేబిళ్ళును వేస్తున్నారు. సాధారణంగా చెక్‌పోస్టు డ్యూటీ సంతోషదాయకంగానే వుంటుందిగాని. అప్పుడప్పుడు యిట్లాంటి ప్రాణాంతక సంఘటనలు కూడా సంభవిస్తుంటాయి. అటువంటప్పుడు ఆ సిబ్బంది చాలదు. వాళ్ళ అధికారాలూ చాలవు.

ఇక్కడొక్క విషయం గమనించాలి ఆ లారీ నెల్లూరునుంచి బయలుదేరిందే అయితే, మధ్యలోవున్న రెండు చెక్‌పోస్టులను ఎట్లాదాటుకొనిపోగలిగింది? ఇది లోతుగా విచారించాల్సిన విషయం. అది తడనుంచి బయలుదేరిన లారీ అంటారు మాకునమ్మకంలేదు. ఆనెంబరు లారీ నెల్లూరుది; కాబట్టి అది యిక్కడనుంచే బయలుదేరివుంటుంది.

నిజానికి చెక్ పోస్టులు నామకార్థమే. వీటివల్ల తెగేదితెల్లారేదీ ఏమీలేదు. వంక

—కొరవ 12 వ పేజీలో

కంకరగుట్టలో యువతి శవం!

ఆమె ఎవరో తెలియదు. ఏ ప్రాంతమో తెలియదు. ఏమిజరిగిందో, ఎట్లా చనిపోయిందో తెలియదు 17 తేది ఉదయం కంకరగుట్టలో ఆమె శవం బయటపడింది.

వెంకటాచలం సమీపాన, కందలపల్లి వద్ద జరిగింది సంఘటన. రైల్వేకూలీలు హెడ్డు నన్నె పాకివెళ్లారు- రైల్వేలైను మీదికి. లైను ప్రక్కనున్న కంకరగుట్టను తట్టలకెత్తి వేసుకి భరించలేని వాసన ముక్కులకు తగిలిందట కాసేపటికి

—కొరవ 7 వ పేజీలో

ట్రాఫిక్ అబందర దశదాటి అరాచకస్థాయిచేరుకొంది!

టౌనులో ట్రాఫిక్ అబందరదశను దాటి చాలాదూరం ప్రయాణించి, అరాచకస్థాయిని చేరుకుంది దీన్నికూడా దాటితే ఇక అరణ్యమార్గమే! అదేమంత దూరం కాదు.

ఇంతకూ ఈ పరిస్థితికి కారణమేమిటి; ట్రాఫిక్ యింతగా దిగజారిపోవడానికి బాధ్యులెవరు అని ఆలోచిస్తే, చాలాకారణాలు కనబడ్తాయి; అందరూ బాధ్యులుగానే అనిపిస్తున్నారు. ట్రాఫిక్ కంట్రోలు చేయాల్సినపోలీసునో, రోడ్లమీదదురాక్రమణలు వగైరా అడ్డంకులు తొలగించాల్సిన అధికారులనో, మరొకరినో యింకొకరినో నిందించేముందు అసలు మనసంగతేమిటో కాస్తచూద్దాం.

నిర్మొహమాటంగా చెప్పాలంటే మనకు బుద్ధిలేదు. అందువల్లనే టౌనులో ట్రాఫిక్ యింత అరాచకంగా తయారవుతోంది. పోలీసు ఐలెండ్‌లో నిల్చున్న కానిస్టేబిల్ అంటే మనకు లక్ష్యంలేదు. అసలక్కడ కానిస్టేబిల్ అనే ఒకాత్మ నిలబడివుందని; అతను ట్రాఫిక్‌ను క్రమబద్ధంగా నడిపే ప్రయత్నంలో తంటాలుపడ్తున్నాడని; అతను చేతనయ్యో చేతకాకనో చూపే సైగలను జనం పాటించాలని మనకు ఏకోశానా అనిపించదు. ఐలెండ్‌లో కానిస్టేబిల్ వుండడమే అరుదు; ఉన్నా అతను ట్రాఫిక్‌ను కంట్రోల్ చెయ్యాలనే శ్రద్ధతో సంజ్ఞలుచూపడమే అరుదు; చూపినావాటిని మనం పాటించడం యింకా అరుదు. వెరసి ట్రాఫిక్ అరాచకం ఏర్పడ్తోంది మరి!

ఒక్కొక్కసారి కానిస్టేబిల్ సిగ్నల్ ప్రకారం మనం వాహనం నిలపడమో పోనివ్వడమో చేశామనుకోండి; అప్పుడు అవతలివాడు పాటించక పోవడంవల్ల ప్రమాదం ఖాయంగా జరుగుతుంది. కాబట్టి బుద్ధిమంతులైనవారు ఏమి చేస్తారంటే, కానిస్టేబిల్ వున్నచోట కాస్తతగ్గి, ముందువెనకలు చూసుకొని, తనకుతానే ట్రాఫిక్ కంట్రోలుచేసుకొని, క్షేమంగా సాగిపోతారు.

చిక్కొచ్చేది చిన్నవాహనాలతోనే! కార్లు గీర్లు కాదు, రిక్షాలు సైకిళ్ళవల్లనే ట్రాఫిక్ అరాచకమంతా! కానిస్టేబిల్ సిగ్నల్‌ను ఏమాత్రం ఖాతరుచేయనివారిలో మొదట సైకిళ్ళను చెప్పుకోవాలి; తర్వాత సైకిల్ రిక్షాలు. వీళ్ళకు ట్రాఫిక్‌పోలీసంటే మరి

సింహపురి సమస్యలు

అలసైపోయి ది వి. ఆర్. కాలేజి, మద్రాసు బస్టాండు, గాంధిబొమ్మ ప్రాంతాల్లో ఉదయం 9-10 గంటలమధ్య, సాయంకాలంచూడండి ట్రాఫిక్‌ఐలెండ్‌లో కానిస్టేబిల్ వున్నాడన్న భయం గౌరవం మచ్చుకైనా కనిపించదు; కనీసం ఆ స్పృహకూడా లేకుండా దూసుకుని విచ్చలవిడిగా తిరిగే సైకిళ్ళు, రిక్షాలు లెక్కలేనన్ని కనబడ్తాయి పాపం, ఏంచేస్తాడు కానిస్టేబిల్? గట్టిగా విజిల్ ఊదడానికికూడా ఊపిరి

—కొరవ 12వ పేజీలో

సుబోధ
ఇంగ్లీషు మీడియం స్కూల్
కోవూరు - నెల్లూరు జిల్లా

★ ఆంగ్ల విద్యాబోధనలో విశిష్ట అనుభవము కలిగిన ఉపాధ్యాయులచే
L. K. G. నుండి 9వ తరగతి వరకు అత్యుత్తమ శిక్షణ
★ చక్కని వసతులతో హాస్టల్ నిర్వహణ
★ స్థానిక విద్యార్థులకు వాహన సౌకర్యం
★ కోరిన విద్యార్థులకు సంస్కృత భాషా బోధన మరియు క్రమశిక్షణాయుతమైన విధానాలకు నిలయమైన మా విద్యాలయంలో

ప్రవేశములు తే 25-5-82 ది నుండి ప్రారంభం
అప్లికేషన్లు స్వీకరించు సమయము: ఉ॥ 9-00 నుండి మ॥ 12-30 వరకు
తరగతుల పునః ప్రారంభం తేది 7-6-82
—వివరములకు—
యం. సులోచన
B. Sc. (M. A.) B. L.
కరస్పాండెంట్ & ప్రిన్సిపాల్
JHANSI ADVTS

ఇండ్లు అమ్మబడును

నెల్లూరుజిల్లా ఆత్మకూరు గ్రామంలోని ఈ దిగువ తెలుపబడిన ఇండ్లు విక్రయించబడును.

1. ఆత్మకూరు గ్రామము వార్డు నెం. 12, అసెస్‌మెంటు నెం. 2310 గల 18 అంకణముల స్థలంలో 13 అంకణముల మిద్దె కట్టుబడి. రెండు బెడ్‌రూమ్లు. రెండు బాత్‌రూమ్‌లు. బావితో సహా.
2. ఆత్మకూరు గ్రామంలో సుందరమ్మ రాములవారి దేవస్థానం వెనుక 12 వ వార్డు అసెస్‌మెంటు నెం. 1751 డోరునెం. 114 ఏ గల సుమారు 8 1/2 అంకణముల సిమెంటు రేకులషెడ్లు 2 అంకణముల ఖాళీస్థలం సెప్టిక్ లెట్రిన్ బాత్‌రూమ్‌తో.

— వివరములకు —
పి. వి. సుబ్బయ్యనాయుడు,
రిటైర్డ్ డిప్యూటీ కలెక్టరు
19/38 ఏ, బాలాజీనగర్ - నెల్లూరు.

క్రమశిక్షణకు! పరిశుభ్రతకు !! విద్యకు
ప్రభాత్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్
ప్రభాత్ ఇంగ్లీషు మీడియం స్కూల్
స్థాపితం - 1970
18/70-1 బారకాసు నెల్లూరు - 524001
పునః ప్రారంభం - 4-6-1982
బ్రాంచీలు
హారో ఇంగ్లీషు మీడియం స్కూల్ | మోహన్ కాన్వెంటు
స్థాపితం - 1975 | స్థాపితం - 1980
పునఃప్రారంభం
(1-6-82)
శ్రీమతి మోహన బాయి — డైరెక్టరు
వై. వి. కృష్ణ — ప్రిన్సిపాల్

నెల్లూరు వాడచ్చేల్లో

విహార్శకుడు

రామానాయుడు జయంతి

"జమీన్ రైతు" స్థాపక సంపాదకుడు స్వర్గీయ నెల్లూరు వెంకట్రామానాయుడు జయంతి జూన్ 3 తేదీ టవున్ హాల్లో జరుగుతుంది. ఈసారి "ఈనాడు" ప్రధాన సంపాదకుడు శ్రీ సిహెచ్. రామోజీ రావు రామానాయుడు అవార్డు స్వీకరిస్తారు.

ఈసభలో ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్, రెవిన్యూమంత్రి శ్రీ జనార్దన రెడ్డి పాల్గొంటారు. ఈ సందర్భంలోనే కవి శివారెడ్డికి సన్మానపురస్కారం జరుగుతుంది. వివరాలు మరువారం.

పెళ్లకూరు మీటింగు- ఓ రేపల్లి ఆక్షేపణ

12 తేదీ కావలిలో శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డి మంచినీటి సమస్యను గూర్చి జి. వ. హాల్లో ఒక సమీక్షా సమావేశాన్ని జరిపారు. ఎవరెవరు హాజరైనారో; ఏమిజరిగిందో మాకు వివరాలు తెలియదు. కాని సమావేశం తర్వాత రామచంద్రారెడ్డిగారు ముఖ్యమంత్రికి ఒక జాబు వ్రాశారు. జిల్లాకు కేటాయించిన 14 లక్షలు చాలదు, 34 లక్షలు కావాలని అందులో కోరారు.

రామచంద్రారెడ్డిగారు జరిపిన సమావేశాన్ని ఆక్షేపిస్తూ, అసలు అటువంటి సమావేశం జరపడానికి ఆయనకు అధికారంవున్నదా లేదా అనేది ప్రభుత్వానికి వ్రాసివున్నానని, ప్రభుత్వంనుండి జవాబు వచ్చేవరకు సమావేశం జరపవద్దని కోరుతూ జి. వ. ఛైర్మన్ శ్రీ ఓరేపల్లి వెంకటసుబ్బయ్య పెళ్లకూరుకు తేట తెలుగులో ఒకజాబు వ్రాశారు.

ఓరేపల్లి జాబు తాను 12 తేదీ రెవ్యూ సమావేశంలో వుండగా తనకు అందిందని పెళ్లకూరు అన్నారు.

ఎంపిసిటి సమస్యవంటి అందరికీ కావలసినవాటిలో అందరూ కలసి కృషి చేయడం; సమీక్షా సమావేశం మంత్రి జనార్దనరెడ్డి ప్రభృతులందరితో జరగడం అభిలషణీయం అంటే బాగుంటుందికాని; క్యాబినెట్ హోదాగల ఒకవ్యక్తి సమీక్షా సమావేశాన్ని ఏర్పాటుచేయడాన్ని సవాల్ చేయడం, అందునా ఒక జి. వ. ఛైర్మన్ వంటివాడు చేయడం సబబుగా అనిపించదు. వర్గ రాజకీయాలు వ్యక్తుల మానసికాలను ఎంత సంకుచితమైనా చేయవచ్చు. ఎంత విషపూరితమైనా గావించవచ్చు. కాని బాధ్యతగలవారు కొంత విశాలదృక్పథంతో వ్యవహరించడం అవసరం. లేకుంటే ప్రజాహితరంగమే మరి మురికికూపమైపోతుంది.

ఈ విషయంలో మేమేమీ విమర్శించదలచుకోవటం లేదు. కాని ఓరేపల్లి బంగారు పంజరంలో చిలకకారాదు; మొదట్లో శివసుగూర్చి జరిగిన చిత్రణ సరైంది కాకపోవడానికి ఆస్కారం కల్గించకూడదు. సహృదయంతో ఇస్తున్న సలహా ఇది.

ధాన్యం రవాణా- సరికొత్త ఉత్తర్వు

మన జిల్లానుంచి ఇతర రాష్ట్రాలకు ధాన్యం రవాణా చేసుకునేందుకు అనుమతిస్తూ మళ్ళీ ఉత్తర్వువచ్చింది. సివిల్ సప్లయ్స్‌శాఖ డైరెక్టరు వేసిన ఆ ఉత్తర్వును కోస్తా అభివృద్ధిమండలి అధ్యక్షుడు శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డి ఈ రోజునే మాకు పంపారు.

ఆ ఉత్తర్వునను సరించి 1981-82 రబీసీజనులోకూడా మనజిల్లానుంచి ఇతర జిల్లాలకేగాక, ఇతర రాష్ట్రాలకుకూడా ధాన్యం రవాణాచేసుకోవచ్చు. ఐతే అందుకు జాయింట్ కలెక్టరు నుండి అనుమతిపొందాలట.

ఈ విషయమై శ్రీ రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రితో శ్రీ వెంకట్రామ్, పౌర సరఫరా మంత్రి శ్రీ వెంకటస్వామితో మాట్లాడి, అనుమతి తెప్పించారట.

రామచంద్రారెడ్డిగారిట్లా అనుమతి ఉత్తర్వులు తీసుకరావడం ఇది మొదటి సారికాదు. మునుపొకసారి తెప్పించారు. కాని అది కాగితాలమీదనేవుండిపోయింది. ఈసారైనా ప్రయోజనం వుంటుందోలేదో చూడాలి.

ఎస్. ఇ.

ఎస్. ఇ. శ్రీ సీతారామరాజు సెలవు పెట్టి వెళ్లారని మేము పోయిన వారం యిచ్చిన వార్త సరికాదని ఆయన మాకు ఫోన్ చేసి చెప్పారు. తాను సెలవే పెట్టలేదని కూడా అయనన్నారు.

కాని 19 తేదీ ఆయన ముప్పయి రోజులు సెలవు మీద రిలీవ్ అయి వెళ్ళారు. ఈ సెలవు ఆయనకై ఆయన పెట్టిందికాదు, పెట్టించబడింది.

రాజుగారు విజాయితీ గల్గిన అధికారి. ఐతే వివాదాస్పదుడయ్యాడు. సెలవుపెట్టలేదనే బుకాయింపులో కలెక్టరు దొబుకు ఏమీ తీసిపోలేదనిపించాడు.

విప్లవాత్మకం

పాత ఎస్. ఇ. శ్రీ డి. బి. దుగ్గిరెడ్డి; ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీయుతులు డి. రాధాకృష్ణరెడ్డి, పి. నారాయణరెడ్డి, బి. సుందరరామిరెడ్డి, ఎస్. కొండలరావు, ఆర్. నారాయణరెడ్డి, వి. శ్రీరాములు శెట్టి సస్పెండ్ కాబడినారు. అంతకు ముందే శ్రీ ఎస్. బి. మునిరెడ్డి సస్పెండ్ అయ్యాడు.

వీళ్ళను "జంగిల్ క్లియరెన్స్" ముంచింది! పైఅర్గురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు 60 లక్షల రూపాయలు అదనంగా - అంటే, అక్రమంగా, కాంట్రాక్టర్లకు చెల్లించగా; ఒక్క మునిరెడ్డిగారే రెండుకోట్లు ముట్టజెప్పారట! వీరిమీద వివరంగా దర్యాప్తు జరుగుతుందట.

ఇది విప్లవాత్మకమైనచర్య కలయో వైష్ణవమాయయో అన్నట్టుగావుంది. కాంగ్రెసు ప్రభుత్వం ఇంత ధైర్యంగా, ఇంతసాహసంగా, ఇంతనిర్మొగమోటంగా, ఇంత కఠినంగా, ఇంత లాలూచీరహితంగా చేయగలిగిందంటే ప్రకంపనంకల్లో ఒక వింతగానుగావిశేరవలసిందే! ఏమైనా అభినందనీయమైనవిషయం. పాపం, ఎస్. ఇ. కొంట్టి దుగ్గిరెడ్డికూడా ఈ శని పట్టుకున్నది; లేకుంటే ఆయన ఇంతటి అపకారానికి, అవమానానికి గురికావలసినవాడు కాదు!

పెంచలయ్య ప్రకటన

అయినదానికి కానిదానికి పత్రికలకు పరుగెత్తడమే కాదు, ఎప్పుడూ వివాదాస్పదుడనే కీర్తినిపొందడం మన ఎం. పి. శ్రీ పెంచలయ్యకు సరదాగా వున్నట్లుంది.

ప్రకటనలు చేయవచ్చు; తన అభిప్రాయాలను స్వేచ్ఛగా వెలిబుచ్చవచ్చు. కాని వాటిఫలితము ప్రభావాల మంచిచెడ్డలను కూడా మనసులో వుంచుకోవాలి. ఇది వరకు ఒకసందర్భంలో పెంచలయ్యను విమర్శించవలసివచ్చింది. మళ్ళీ అటువంటి అవసరం కలగదనుకున్నాము. అప్రియమైన ఆపనిని పెంచలయ్య మాకు తప్పించలేదు. శ్రీనివాసులురెడ్డిగారితో తాను సహకరిస్తే సరేసరి; లేకుంటే తన ప్రకటనవల్ల తాను శ్రీనివాసులురెడ్డికంటే, తన అభిమాన నాయకుడైన జనార్దనరెడ్డికి ఎక్కువ అపకారం చేస్తున్నాడనే సత్యాన్ని పెంచలయ్య గమనించడం మంచిది.

శ్రీనివాసులురెడ్డి షరా మామూలుకు వచ్చాడు; జనార్దనరెడ్డిమీద ఆరోపణల అధ్యాయాన్ని పునఃప్రారంభించాడు. విద్యానగర్‌వద్ద మిగులుభూమి 105 ఎకరాలు జనార్దనరెడ్డి దిగమ్రింగాడనేది ఆయన ఆరోపణలలో ఒకటి. అది అసత్యమనో, అభూతకల్పననో పెంచలయ్య ఖండిస్తే సముచితంగా వుండేది. కాని ఆయన ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్‌మీదనేపడి దుమ్మెత్తారు. అంతటితో నైనా సరిపెట్టకొనివుంటే, కొంతలోకొంత బాగుండేది. ముఖ్యమంత్రి సతి శ్రీమతి జయప్రదను వివాదంలోకి లాగాడు. ఆమె సూపర్ సి. ఎం. గా వ్యవహరిస్తున్నదని విమర్శించాడు. అనవసరం, అసందర్భం, అనుచితమూకాదా నిర్హేతుకంగా ఆమెమీద బురదచల్లడం?

ఒక మంత్రిమీద ఒక శాసనసభ్యుడు నిందారోపణలు చేయడం క్రమశిక్షణా విరుద్ధమంటాడు పెంచలయ్య. కాని పార్లమెంటుసభ్యుడైన తాను ముఖ్యమంత్రి మీద నిందలువేయడం క్రమశిక్షణకు వస్తుందో పెంచలయ్యే చెప్పాలి! శ్రీనివాసులురెడ్డిది వినయతప్పు అయితే, పెంచలయ్యది పెద్దతప్పు అవుతుంది, కాదా? ఇటువంటి స్వవచోవ్యాఘాతాల ప్రకటనలేసే వారి మనసుకురావు కాబోలు?

పెంచలయ్య మరచిపోయినట్టున్నాడు: డాక్టర్ చెన్నారెడ్డి హయాంలో అనాడు రెడ్డిని సూపర్ సి. ఎం. అని శ్రీనివాసులురెడ్డి అంటే సుమం చాలకపెరక్కన్నాం. అదేమాట పెంచలయ్య ఇంకొకరికంటే ఎట్లా వుంటుంది? పెంచలయ్య ప్రకటన సంగతి జనార్దనరెడ్డికి తెలియదు: పైగా మారిదే ఆయన పత్రికల్లో చదివాడు. కాని లోకం అవిధంగా అనుకోదు. పెంచలయ్య తనప్రకటనద్వారా జనార్దనరెడ్డిమీద ముఖ్యమంత్రికి దురభిప్రాయం కల్గిస్తున్నాడు; వారిమధ్య అగాథం పెంచుతున్నాడు: పెద్దచేస్తున్నాడు. ఆవేశంలో పెంచలయ్య ఇది గమనించి వుండడు.

"శ్రీనివాసులురెడ్డి అటువంటి ప్రకటన చేయకుంటే నేను అటువంటిప్రకటన చేసేవాడినని చెప్తావా?" అన్నాడుముఖ్యమంత్రి మాతో. పెంచలయ్య ప్రకటనకు ముఖ్యమంత్రి చాలా బాధపడ్డారు. జనార్దనరెడ్డి కూడా అటువంటి ఆవేదనే వ్యక్తంచేశారు.

పెంచలయ్యగారూ! మేము నీశ్రేయోభిలాషులం. మీరు పత్రికా ప్రకటనల చాపల్యాన్ని తగ్గించుకోవాలి; ఎం. పి గా హుందాగా వ్యవహరించాలి! సరేనా?

స్వంతానికి కాదు- సంస్థకు!

విద్యానగర్ ఇంజనీరింగ్ కాలేజి వ్యవస్థాపకుడు శ్రీ నెక్కలపు శివకోటారెడ్డి (పేదూరు) కుమారులకున్న మెట్టభూమిని భవిష్యత్ విస్తరణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని హరిజనవిద్యార్థి ఉద్ధారకసంఘం ధర చెల్లించినది. శివకోటారెడ్డి ఇలాకావారి మిగులుభూమి య127-60 సెంట్లను తమసంస్థలకువుచితంగా ఇవ్వవలసిందిగా తే2-6-80ది దరఖాస్తు పెట్టుకున్నారట; సంస్థ కార్యదర్శి వర్తమానం ప్రకారం అవి ఇంకా మంజూరుకాలేదు; ప్రభుత్వ అధీనంలోనే వుంది.


వాస్తవం ఇది అయినపుడు ప్రభుత్వ భూమిని పేదలకు పంచకుండా జనార్దనరెడ్డి దిగమ్రింగాడని శ్రీనివాసులురెడ్డిగారు ప్రకటనచేయడం ఏమిన్యాయం? హైదరాబాదులో భూ ఆక్రమణ రభస ఒకటి కొనసాగుతున్నదికాబట్టి, ఈసమయంలో అయితే జనార్దనరెడ్డినికూడా అందులో ఇరికించవచ్చుననేదురుద్దేశ్యం తప్ప, ఇందులో సత్యంకాని, ప్రజాహితంకాని ఏమైనావుందా? ఒక మాజీమంత్రి అంతటివాడు ఇంత నిర్బాధ్యంగా వ్యవహరించవచ్చునా?

విద్యానగర్‌కు 1969 లోనే య 186-91 భూమిని ప్రభుత్వం ఉచితంగా ఇచ్చింది. సంస్థలు పెరిగిపోతున్నాయి. స్థలంకూడా ఎక్కువకావాలి. అటువంటప్పుడు ఈ 127 ఎకరాలకోసం వారు దరఖాస్తు పెట్టడంలో, ప్రభుత్వం మంజూరు చేయడంలో తప్పేముంది? ఈనాడు జనార్దనరెడ్డి రెవిన్యూమంత్రి కాబట్టి నిందలు వేస్తున్నారు. ఆనాడు 1969 లో, 187 ఎకరాలు ప్రభుత్వం ఎట్లాయిచ్చింది? జనార్దనరెడ్డి స్వంతానికి

-తరువాత 7 వ పేజీలో

పేజీల పొరపాటు

ఈ పత్రికలో 9 పేజీ నంబరు పొరపాటున 11 గా అచ్చయింది; ఆ పేజీ నుంచి 12 పేజీ చూపిన క్రమం 10 లో ప్రచురితమైనాయి. సవరించుకోవలసినది.



• కన్నీటినీరాజనం •

మాకు ఆప్తుడు, ప్రేమ పాత్రుడు

తన ఔదార్యం-తో ఎందరినో

అభివృద్ధికి తెచ్చిన

త్యాగధనుడు

నిర్మలత్వం, నిష్కాపట్యం

మూర్తీభవించిన మనీషి

మా అందరికీ మార్గదర్శి

సి. వి. రెడ్డి

మమ్ములను అనాధలుచేసి

దివికేగినారు.

ఆయన పవిత్రాత్మకిదే

మా కన్నీటి నీరాజనం.

ఎం. అబ్బాయ్ శెట్టి

వి. నందగోపాల్

మురళీ టెక్స్‌టైల్స్

నెల్లూరు - 2.

హైదరాబాద్ లేఖ (మొదటి పేజీ కొరవ)

వస్తే, ముఖ్యమంత్రి పదవి మాటేమిటన్న ప్రశ్నను ప్రధాని దృష్టికి కొందరు తెచ్చినట్లు తెలిసింది. పైగా శ్రీ దామోదరం సంజీవయ్య హరిజన నాయకుడు దొరకడం కూడా కష్టం. ఎన్నికల సమయంలో హరిజన అధ్యక్షుడిని తొలగించి, వేరే కులానికి ఇవ్వడం ఆత్మహత్యా సదృశం అనికూడా ప్రధానికి కొందరు సలహా యిచ్చినట్లు తెలిసింది. దీనితో పి. సి. సి. అధ్యక్షుని మార్పు ప్రయత్నానికి పురిట్లోనే సంధి కొట్టింది.

అయితే దాము కష్టాలు అంతటితో అంతం కాలేదు. ఆయన్ను ఇరకాటంలో పెట్టడానికి పి. వి. ని. కొందరు అడ్డం పెట్టుకుంటున్నట్టు తెలిసింది. పి సి సి (ఐ) అధ్యక్షుని జాబితా వీరికి ఇందుకు ఉపయోగపడింది. పి. సి. సి. ల. జాబితా ఖరారు కాకుండానే ప్రభాకరరావు అధ్యక్ష పదవినుంచి నిష్క్రమించాడు. ఇప్పుడు దాముకు కూడా ఈ పని అడుగడుగుకు గండంగానే వుంది. ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ కరుపయ్య మూపనార్‌కు డి. సి. సి. అధ్యక్షుల జాబితా సమర్పించి ఇప్పటికే ఎన్నో వారాలు అయింది. అయితే దానికి ఇంతవరకు మోక్షం కల్గలేదు. ఆమోదం లభించలేదు.

యువతి శవం (5 వ పేజీ కొరవ)

వర్, ఇన్‌స్పెక్టరో ఎవరో వచ్చి, కంకర తొలగించివేసరికి, యువతి శవం బయట పడిందట.

ఆమె వయస్సు 20 సంవత్సరాలుండ వచ్చునట. కాస్త మంచి కుటుంబానికి చెందినదిగానే కనబడిందట. అప్పటికి రెండు రోజులుగా శవం ఆ కంకరగుట్టలో వుండి వుంటుందని పించిందట. వెంటనే వెంకటాచలం పోలీస్‌కు రిపోర్టు చేస్తే, అది తమ అధికార పరిధిలో లేదంటూ రైల్వే పోలీసుకు ఫిర్యాదు చెయ్యమని ఉచిత సలహా యిచ్చారట. తర్వాత రైల్వే పోలీసుకు కూడా ఫిర్యాదు చేశారట కాని, వాళ్ళు అసలా మాటే తలకెక్కించుకొన్నట్టు లేదు.

ఈ సమాచారం మాకు అంది మూడు రోజులైంది. అప్పటికే శవం కుక్కల నక్కలపాలబడి రూపం లేకుండా పోయిందని అన్నారు. మరి యిప్పటికి ఎముకలు తప్ప మరేమీ మిగిలివుండకపోవచ్చు.

ఎవరో ఎక్కడో హత్య చేసి, ఏ అర్ధరాత్రి సమయంలోనో రహస్యంగా తెచ్చి, ఆ కంకరగుట్టలో పూడ్చిపెట్టేసి గప్‌చిప్‌గా వెళ్ళిపోయుంటారు. ఆమెను చూస్తే, ఈ ప్రాంతానికి చెందిన మనిషిగా కనపడటం లేదని అంటున్నారు. పైగా ఈ ప్రాంతానికి చెందినామె అయితే, ఈపాటికే బయటపడి వుండేది. కాబట్టి ఇది ఎక్కడో జరిగిన హత్య అయివుండాలి. ఆమె మంచి వయస్సులో వున్న యువతి కాబట్టి, ఈ హత్య వెనుక సెక్సుకు సంబంధించిన కారణాలు కూడా వుండేవుండవచ్చు. ఇంతకూ పోలీసు దర్యాప్తుకు దిగితేగదా, ఆ నిర్భాగ్యురాలెవరైందీ, హత్య ఎట్లా జరిగిందీ బయటపడేది?

మేము - మీరు (3వ పేజీ కొరవ)

అంటారు పెద్దాయన. ఆయినంటారూ - మేము దరఖాస్తులలో గ్రూపు సరిగా రాయలేదట. అంత చేతకానివాళ్ళమా మేము? అదే నిజమైతే అక్కా కూడా కాలేజీకేకదా? దరఖాస్తులో ఒక గ్రూపు రాసి, పరీక్ష ఇంకొక గ్రూపులో రాయను అనుమతించడానికి విశ్వవిద్యాలయం వారు వాజమ్మలా?

తాము నిర్వహించే పరీక్షల పట్ల, విశ్వవిద్యాలయం అధికారులకు ఎంతటి శ్రద్ధ, ఆసక్తి వుందో తెలుసుకోవడానికి ఈ ప్రశ్నాపత్రాల ప్రహసనం ఒక నిదర్శనం.

నెల్లూరు K. రమేష్

(6వ పేజీ కొరవ)

తీసుకుంటే తప్పుపట్టాలేవి. సంస్థకు ఇవ్వడాన్ని ఆక్షేపించడం అన్యాయమే అవుతుంది.

ఈ 127 ఎకరాలభూమి సాగుకు లాయకీ అయిందికూడా కాదు: కొంతరాతి ప్రదేశం, నీటివసతిలేదు. పేదవారికి ఉపయోగపడేదికూడా కాదు. ఈ వాస్తవాన్నికూడా గ్రహించాలి.

శ్రీనివాసులురెడ్డిగారు మళ్ళీ పాతదోరణికే వస్తున్నారు: ఆ "సింగిల్ పాయింట్ ప్రోగ్రాం"నే చేపడుతున్నారు: తనకుతాను విన్నవాడై పోతున్నాడు!

నెల్లూరు బజారు

మొలగొలుకు పుట్టి	రూ 1150-00
ఐ. ఆర్. 20	1070-00
2508	1050-00

ఆంకో



బ్యాటరీలు

దృఢమైనవి-నమ్మకమైనవి మన్నికైనవి

కార్లకు, బస్సులకు, ట్రాక్టర్లకు లారీలకు, మోటారు సైకిళ్లకు

నెల్లూరు, చిత్తూరుజిల్లాలకు

—డీలర్లు—

ఎం. జీ. బ్రదర్సు

ఫోన్: 3306, 4976

బ్రాంచి: నాయుడు బిల్డింగ్స్ చిత్తూరు.

ఫోన్: 2686

Required

One Retired Civil Engineer to work at Ramagundam

CONTACT,

B. Sreenivasulu Reddy
C/o. Nirmala Coffee Works
Trunk Road, Nellore
Phone : 3280

హరికథలు

చెప్పబడును.

టి. లక్ష్మీరాజ్యంభాగవతారిణి

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్రకథకులు

టి. ఆంజనేయశర్మభాగవతార్

ఆర్గనైజరు:

టి. సి. వి. గుప్త

1/238 నవాబుపేటబజారు, నెల్లూరు.

మాచర్లవారిపాలెం పంచాయతి

టెండరు

మాచర్లవారిపాలెం గ్రామపంచాయతికి 4 అడుగుల ట్యూబులైట్సు (క్రాంప్టన్ కంపెనీ వారివి 7 నంబర్లు సరఫరాచేయుటకు రు. 25-00లు ధరావత్తు చెల్లించిన వారివద్దనుండి 1-6-82 తేది ఉదయం 10 గంటలలోపల టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. ఇతర వివరములు పంచాయతి ఆఫీసు పనిచేయువేళలో తెలుసుకొనవచ్చును.

వి. వి. రమణయ్య
సర్పంచ్.

ముత్తుకూరు కో-ఆపరేటివ్ లోన్ అండ్ సేల్ సొసైటీ, ముత్తుకూరు

ఈ సంఘమునకు చెందిన ముత్తుకూరులో నున్న ధాన్యపుకొట్లను మరమ్మతు చేయుటకుగాను ధరావత్తు రూ. 450 లు చెల్లించినవారివద్దనుండి టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు స్వీకరించుటకు ఆఖరు తేది 25-5-82 మధ్యాహ్నము 3-00 గంటలు. టెండర్లు ఆదేరోజు సా. 4గం.కు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ఎస్టిమేటు మొత్తం రు. 4,500 లు. మిగిలిన వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

దువ్వూరు సుధాకరరెడ్డి
ప్రెసిడెంటు.

IS YOUR CHILD 3 PLUS YEARS

It is time
Admit him
In

SIDDARDHA ENGLISH MEDIUM SCHOOL
OLD TOWN
KAVALI

ADMISSIONS FROM 1—6—82

HOSTEL ATTACHED

Reputed for Descipline and Individual attention.
Reserve your seat Today

FOR DETAILS Contact Correspondent.

NOVOPAN

"నోవో పాన్"

నూతనమైకా అంటించిన పార్టికల్ బోర్డులు

భవనపు లోపలి భాగములకు, ఫర్నిచర్‌కు

డీలర్సు

గుప్తా ఏజన్సీస్

ట్రంకురోడ్ — నెల్లూరు.

స్థాపితం: 1975. ఫోన్: 535.

సుప్రభాత్

ఇంగ్లీష్ మీడియం నర్సరీ స్కూల్

కస్తూరిభవన్ - గూడూరు

నెల్లూరుజిల్లా

వేసవి సెలవులనంతరం మా కాన్వెంట్ 2-6-1982 తేదీన పునఃప్రారంభం

అడ్మిషన్లు జరుగుతున్నవి

ఎల్.కె.జి. క్లాసునుండి 5వ క్లాసువరకు అనుభవంగల లేడీ టీచర్లచే సుశిక్షణ ఇవ్వబడును.

Our Convent Teaches: Sincerity, Obedience, Orderlyness, Co-operation, Decipline and Learning.

బాడుగకు

D. K. Govt. Colleges walking distance లో మూడిరూ వసతులు రెండు బెడ్ రూములుగల Flat బాడుగకు ఇవ్వబడును. Govt. / Private Company Officersకు preferance For particulars contact:

K. SESHAGIRI RAO
Telephone: 3272.



Kelvinator
REFRIGERATORS



sold and serviced
in over
140
countries

అథరైజ్డ్ నెల్లూరు స్టాకిస్టు :
సాయినాథన్ & కంపెని
ట్రంక్ రోడ్, నెల్లూరు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వస్త్రాల పేట, నెల్లూరు.

బంగారు వేలం నోటీసు

శ్రీ మేనాటి సుబ్రహ్మణ్యం
S/o. ఇందుపూరు రెడ్డి
పగిడివారివీధి, వస్త్రాల పేట
నెల్లూరు,
Loan No. G L 5/358

అయ్యా,

ఇందుమూలముగా మీకు తెలియ జేయునది ఏమనగా 4-8-1978 తేదీన పొందిన బంగారు నగలమీద ఋణము రూ. 1300/-లు ఇంతవరకు పూర్తిగా చెల్లించనందువలన సదరు ఋణమునకు తాకట్టు పెట్టిన నగలు ఈనెల అనగా 28 మే 1982న 3-30 గంటలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వస్త్రాల పేట బ్రాంచి ఆవరణములో బహిరంగ వేలము వేయబడును. ఋణములోకి బాకి రూ. 1200/-లు కష్టనష్టములకు మీరు బాధ్యులు గమనించవలెను.

—బ్రాంచి మేనేజరు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రకటన

ఇందుమూలముగ యావన్మందికి తెలియజేయడము, నెల్లూరు రిజిష్ట్రేషన్ ఆఫీసు రోడ్డు ఇంటి నెం. 7/1150 లేటు C.S. గోవిందస్వామి మొదలియారుకి, అది శ్రీమతి యస్. సరోజినికిని, సికిందరాబాదు వెంకలగూడ కాపురస్తులు శ్రీమతి జయశ్రీ, ఆమె మైనరు కుమార్తె సంధ్యారాణికిని సర్వ హక్కులు గ్రస్తమై యున్నది కనుక త్వరలోనే మోసానికి దగ్గర పడిన దినము లో పాల్గొన్న సమ్మతించగలరని నా కక్షిదారులైన జయశ్రీ, సంధ్యారాణి తరపున ప్రకటించుచున్నాను.

—వి. మాధవరావు
అడ్వొకేటు

ప్రకటన

నెల్లూరు టౌన్ ఏరియాలలో బిల్డింగులు యిండ్లు, స్థలములు, పొలములు, పాపులు కొనదలచిన, అమ్మదలచినవారు స్వయముగా గాని, పోస్టుద్వారాగాని మాతో సంప్రదించగలరు.

బి. రామారావు
వి. ఆర్. బ్రోకర్స్
16/148 ఆలిటోట గ్రహారం
(సిరియల్ బ్యాంకు ఎదురుగా),
నెల్లూరు.

శివారెడ్డి పద్యాలు

లేగుంటపాడు

ఉప్పు గంటులెయకు, వుప్పొంగిపోవకు
అత్తిపొత్తికన్న అవసరమ్ము
పరువు లేగ్నపాడు! పదితావుఏనాడా
గోతిలోన, బ్రహ్మవ్రాతనిజము!

కలిమిబలిమి నీకు కావల్సినంతుంది.
భోగభాగ్యముంది లోలెడంత.
నీకులేనిదొకటి నిజము జెప్పాలంటె
కలిశగుండెకాయ కలతపడకు!

దానకర్ణుడీవు, దాదాపు బలివకు
వత్రపీవు 'శిబి' వారసుడీవు
పాత్రమెరిగినివ్వ ధనమైన తృణమైన
సహకరించు, కలదు సార్థకమ్ము!

అర్థమైంది కవికి అమ్మ లేగనపాడు
వెరచదాటుమాటు పాలిటిక్సు
క్రొత్తగాదు నీదుయెత్తు నక్కలజిత్తు
ప్రతిదిదెలుసు, పోదు పాతివ్రత్యం!

పాలిటిక్సు గ్రామపార్టీలు మాకొద్దు
అవసరంల గ్రూపులన్నివాకటె
కాని చెచ్చిపొయ్యి పైనొచ్చి పడుతుంటె
గోకుతుంటె బాధ మాకెగాదు!

తిట్టా లేగనపాడూ!
అట్టే వినుపెద్దవాణ్ణి అగ్రహపడకలా
పుట్టినగ్రామము నీవని
పట్టగింప నీకుకొత్త మర్యాదివ్వా!

ఆర్టీసి బస్టాండు

మంచినీళ్ళయిచ్చె మారాజునీపేర
మాటజెప్పె పెద్దమనిషి అక్క
డెవకులేయు యేల ఎన్నొలక్షలుఖర్చు
ఆర్టీసీకి, దాన్ని అడిగెదెవరు?

నీడి వట్టియుర్ర నీళ్ళనస్తైయిస్తె
ఎంతపూట, అడిగెదెవడు క్రమ?
అర్థమైంది యిస్తూ కార్టీసుగుట్టు
మట్టుకాని బయట బెట్టగాదు!

ప్రొఫెసర్ జి. ఎన్. రెడ్డి

అరపరానిసిరి అపేక్ష కవులంటె
సానుభూతి పేదసాదలంటె
మజ్జిగిచ్చి బెట్టమాపె జిర్మ్యార రెడ్డి
తీర్చెదప్పి మంచితీర్థమిచ్చె!

పూలవ్యాపారి

పూలవ్యాపారి వేమయ్య పోయెదివికి
బంతి వేమంతి వ. పంగి దావురుమనె
విరు గులాబీలు, పెళ్ళిళ్ళ విన్నపోయె
కారణములేనిపగవాడు కాలయముడు!

వేమన

(4 వ పేజీ తరువాయి)

కున్నారు. సమాధిపనికంటే ఈ సంస్థపనే ముందుకురావడం సంతోషించవలసిన విషయం. కళాప్రపూర్ణ మరుపూరు కోదండరామరెడ్డి ఈ కేంద్రానికి ప్రధాన సలహాదారు. తనకు తోడుగా బండి గోపాలరెడ్డిని, అనంతపురం కాలేజీ తెలుగు లెక్చరర్ శ్రీ కె. నగిరెడ్డినీ తీసుకున్నారు వీళ్ళముగ్గుర్నీ సారధ్యసంఘం అన్నారు. 1980 మార్చి 29వ తేది ఉదయం సారథ్యసంఘం తొలి సమావేశం హైదరాబాద్‌లో దేవాదాయశాఖ కార్యాలయంలో అప్పటి దేవాదాయ కమీషనర్ శ్రీ ఎం. చంద్రమౌళి రెడ్డి అధ్వర్యంలో జరిగింది. ఆ సమావేశంలో వేమన విషయమై జరగ వలసిన కృషిని సమీక్షించారు.

కటారుపల్లెలో 25 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనపరచుకొని ఆ స్థలంలో దేవాదాయశాఖ స్థపతి అధ్వర్యంలో రాజగోపురంతో వేమన ఆలయం కట్టించాలనీ, దానికి అనుబంధంగా ఒక సమావేశ నల, భజన ప్రార్థన మందిరం నిర్మించాలనీ, వేమన ఆలయంలో నిత్య పూజా నివేదనకు ఏర్పాట్లు చేయాలనీ తీర్మానించారు. వేమన కవిత్వం, వేదాంతం, చరిత్ర తదితర అంశాలపై వేమన విజ్ఞాన కేంద్రంలో పరిశోధనాయజ్ఞం కొనసాగా లన్నారు. ఆసంస్థ తరపున వేమనపద్యాల పరిష్కరణ ప్రచురణ ఒకటి, సంక్షిప్త ప్రచురణ ఒకటి విడివిడిగా తీసుకవద్దా మనుకొన్నారు. వేమనపైన ఇంతవరకూ అన్నిభాషలలో వెలువడిన రచనలన్నింటినీ సేకరించి వాటిని ఒకే సంపుటిగా గుదిగుచ్చాలనుకొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో వేమనపై ఉపన్యాసాలు ఇప్పించడం, పిల్లలకు పోటీలు నిర్వహించడంవంటి కార్యక్రమాలు మరికొన్ని చెయ్యాలనుకొన్నారు. చిల్లిమెడలో గంటకట్టెదెవరన్న ప్రశ్న వచ్చింది. మరుపూరువారు ఏకశిల వున్నారోగాని వెంటనే బం. గో. రె. పరిశోధనా అఫీసర్‌గా ప్రతిపాదించారు. ఆయన జీతభత్యాలనుకూడా వారే నిర్ణయించేశారు. పత్రికల్లో ప్రకటన, ఇంటర్వ్యూలు ఇటువంటి "న్యూసెన్సు" జోలికి ఎవరూ వెళ్ళదలుచుకోలేదు. కమిటీలో ముగ్గురే వుంటే 'మొనోపలీ' అనుకుంటారని కాబోలు, మరొక నలుగురికి జి.ఎన్. రెడ్డి (శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం) కొర్లపాటి శ్రీరామమూర్తి (ఆంధ్ర విశ్వవిద్యాలయం) బిరుదురాజు రామరాజు (ఉస్మానియా విశ్వవిద్యాలయం) ఎన్. గోపి (వేమనపై తెలుగులో తొలి డాక్టరేట్ సమర్పించిన హైదరాబాదు లెక్చరర్) గార్లకు స్థానం కల్పించారు. వీరుగాక ప్రభుత్వం తరఫునకూడా కొందరు కమిటీలో చేరారు. ఇలా విస్తరించబడిన సారథ్యసంఘం సమావేశం 1980 మార్చి 31 తేదిన సచివాలయంలో చెన్నారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. ఏవోకొన్ని చర్చలూ గిర్చలూ జరిగాక వేమన విజ్ఞాన కేంద్రంపై శ్రీ చంద్రమౌళి రెడ్డి తయారుచేసిన నివేదికను కమిటీ ఆమోదించింది. రీసెర్చి స్కాలర్‌గా బం. గో. రె. నియామకాన్ని ఆమోదించి వెంటనే పని ప్రారంభించమన్నారు. 1980 ఏప్రెల్ 14 తేదిన వీళ్లే మళ్లి సమావేశమై మళ్ళీ ఘాటుఘాటుగా చర్చలుజరిపారు వేమన విజ్ఞానకేంద్రానికి గామా హైదరాబాదులో రెండున్నరకోట్ల వ్యయంతో ఒక భవన సముదాయాన్ని నిర్మించాలని అభ్యాటంచేశారు. నౌబత్ పహాడ్‌పై బిర్లాల వేంకటేశ్వర మందిరానికి దక్షిణంగా స్థలనిర్ణయంకూడా జరిగిపోయింది. ఐతే కొండంతరాగంతీసి తుస్సుపదం పాడినట్లుగా కాగితాలపై కోట్లు కేటాయించి ఇవ్వటానికి 50 వేలుమాత్రం వేమన కేంద్రానికి దానం చేశారు.

పుష్కరాలలో వేమన!

1980 లో కృష్ణా పుష్కరాలు వచ్చాయి. పిండ ప్రదానాలు చెయ్యడానికి విజయవాడ వచ్చిన లక్షలాది తీర్థప్రజలకు ఆకస్మికంగా వేమన ఎదురుపడ్డారు.-తిరుమల తిరుపతి దేవస్థానంవారి పుస్తక విక్రయశాలలో! ఆఫ్‌సెట్ ముద్రణతో అందంగా ఆకర్షణీయంగా కేవలం రెండున్నర రూపాయలవెలతో అందరికీ అందుబాటులో వున్న "వేమనపద్యాల" పుస్తకాన్ని దేవస్థానంవారిభగవద్గీతతోబాటుగా, జనం ఎగబడికొన్నారు. "పిండములజేసి పితరులదలచిపొసి కాకులకుసుపెట్టు గాడ్దెలార!" అంటూ దీవించిన వేమన్న పద్యాలు పుష్కరాలలో హాట్‌కేక్స్‌లాగా అమ్ముడుపోవడం మరొక వైపరీత్యం!

బంగోరె సంపాదకత్వంలో వచ్చిన ఈ "వేమనపద్యాలు" వేమన విజ్ఞాన కేంద్రంవారి తొలిప్రచురణ. వేమన పద్యాలను తొలిసారిగా సంకలనంచేసి 1829 లో ముద్రించినవాడు సి. పి. బ్రౌన్. ఆ ప్రచురణకు అదనంగా మరికొన్నిపద్యాలు చేర్చి, 1839 లో బ్రౌన్ ఇంకోసారి పునర్ముద్రణ తీసుకవచ్చారు. 143 సంవత్సరాల క్రితం మద్రాసులో ముద్రితమై దురదృష్టవశాత్తూ మనదేశ గ్రంథాలయాలలో అలభ్యమైపోయిన ఈ వేమన పద్య సంకలనం లండన్ లైబ్రరీనుండి సేకరించిన ఫోటో కాపీ ఆధారంతో పునర్ముద్రింపబడింది. ఇందులో మొత్తం 1171 పద్యాలు వున్నాయి.

గొడవలు : ఘర్షణలు

అధికార యంత్రాంగపుబనపవట్టాలలో ఇమడలేని వ్యక్తిత్వం బంగోరెది. పైగా 'సర్చి'కి అయనపనికివస్తాడేగాని 'రీసెర్చి'కి కావలసిన సంయమనం, సృజనాత్మకత, వస్తువిశ్లేషణ సామర్థ్యంఆయనలోలోపించినట్లుగా తోస్తుంది. అందుకే ఆ పదవికి ఆయన తగడని చాలామంది అనుకున్నారు. అప్పటి దేవాదాయ కమీషనర్ కూడా ఆలాగే అనుకున్నట్టున్నారు. ఇద్దరికీ ఎక్కడో ఏదో బెడిసింది. అధికారం, అవిధేయత ఈ రెంటిమధ్యా ఘర్షణ మొదలై తీవ్రస్థాయికి జేరుకొంది. ఫలితంగా వేమన కీర్తిమూర్తి ప్రకాశనకార్యక్రమం వెనకబడసాగింది. ఎప్పుడో, ఎవరో ఏ ప్రాంతంలో వేమన్నను తెరమరుగు చేసేందుకు 'మూగకుట్ర' చేశారని ఈనాటి విమర్శకులు (వారిలో బంగోరె కూడా వున్నారు) గొంతు చించుకుంటూ వుంటారు. కాని ఈనాడు వేమన్నకు జరిగిన అపచారం అంతకంటే ఎక్కువే! ఇద్దరు పెద్దరు వ్యక్తులు ఒకరితో ఒకరు రాజీపడలేక ఒక ప్రజా సంస్థను పునాదులలోనే నిలువునా కూల్చివేశారు.

రాజకీయ చదరంగంలో పావు!

ఇంతలో చెన్నారెడ్డి ప్రభుత్వం గద్దె దిగిపోయింది. అధికార అవసానదశలో వుండగా చెన్నారెడ్డిగారికి ఈగొడవను సర్దుబాటుచేసే అవకాశం లేకపోయింది. చెన్నారెడ్డి స్థానంలో ముఖ్యమంత్రిగా వచ్చిన అంజయ్య వేమనకేంద్రం చెన్నారెడ్డి 'మానసపుత్రిక' అనుకున్నారో ఏమో దానిపై సవతితల్లి ప్రేమనే చూపించారు. ఆస్థాన విద్వాంసుల్ని నియమించడానికే ఆయనకాలమంతా సరిపోయింది. కొత్త కమీషనరుగా వచ్చిన శ్రీ రాజగోపాలరావు ఆ ఊసే ఎత్తుకోలేదు. శాసనసభలో కొందరు దాని విషయమై చర్చ లేవనెత్తారు. వేమన కేంద్రాన్ని మూసివెయ్యటంలేదని ఇంకా భారీ ఎత్తున అభివృద్ధిపరచనున్నామని ప్రభుత్వం తరఫున సమాధానం వచ్చింది. కానీ అది కేవలం బుకాయింపు అని తెలుసుకోటానికి ఎంతోకాలం పట్టలేదు! చివరికి వేమన భవితవ్యాన్ని ఎటూ తేల్చకుండా నే అంజయ్య వెళ్లిపోయారు. ఇక ఇప్పుడు వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ విద్యామంత్రిగా వున్నప్పుడే వేమన కేంద్ర వివాదా లకావిడికి ఒక ప్రేక్షకులు గనుక, వారుదెయ్యా లనుకుంటే ఈ కేంద్రాన్ని తిరిగి పని చేయించటం సులువైనపని. ఇలా రాజకీయాల రొంపిలో ఈ కేంద్రం కూరుకుపోయింది.

కన్నం పడిందా?

వేమన విజ్ఞాన కేంద్రానికి గాను సేకరించిన అతివిలువైన డాక్యుమెంట్లు కొన్ని బంగోరె వెంట, మరికొన్ని ఆతిరువాత అంతర్ధానమైపోయినట్లు కొందరు అనుమానిస్తున్నారు. ఈ విషయమై మరుపూరువారు దేవాదాయ కమీషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు కూడా తెలుస్తుంది. మరి ఆ కాగితాల దస్తాపు చేసిందో లేదో తెలియదు. పోయినవి పోతేపోయాయి కాని ఉన్నవాటి నైనా జాగ్రత్తచేసి భావి పరిశోధకులకు ఉపయోగపడేలా చూసి, ఈ కేంద్రం సేకతో ఇంతవరకు ఖర్చుచేసిన ప్రజాధనానికి ఒక సార్థకత కల్పించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైనవుంది. ఇప్పటికే కటారుపల్లెలో వేమన పేరిట ఒక పాత సమాధివుంది. హైదరాబాద్‌లోని యోగివేమనవిజ్ఞానకేంద్రం వేమనకు మరొక కొత్తసమాధి కాకూడదు.

పంచాంగం

రోహిణికార్తె

మే 25 వ తేది పగలు 11-03 గంటలకు రోహిణికార్తె ప్రవేశం.

కర్తరి త్యాగం

మే 28 వ తేదితో కర్తరి పోవును.

ముహూర్తము

మే 28 వ తేది సకల శుభకార్యములు చేయవచ్చును.

మేనెల తిథులు

22 శని చతుర్దశి ప. 12-58 గం. వ.
23 ఆది అమావాస్య ప. 10-46 గం.
24 సోమ జ్యేష్ఠశుద్ధ పాడ్యమి
ఉ. 8-28 గం. వ.
25 మంగళ విదియ ఉ. 6-07 గం వ.
తదియ తె. 3-38 గం.
26 బుధ చవితి రా. 1-00 గం. వ.
27 గురు పంచమి రా. 10-47 గం.
28 శుక్ర షష్ఠి రా. 8-46 గం. వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి



జమీన్ రైతు చందా

సంవత్సరం చందా రు. 40-00
6 నెలలకు రు. 20-00

ఏడాదికి ఆరుచిత్రాలే- దాసరి సరికొత్త నిర్ణయం!

మే 4 తేదీ దర్శకనిర్మాత దాసరి నారాయణరావు జన్మదినం. ప్రతి సంవత్సరం అయన జన్మదినం ఆడంబరంగానే జరుగుతుంది. ఈ సంవత్సరమూ అంతే అనాడు దాసరి నిర్మాతలు, శ్రేయోభిలాషులు, నటీనటులువచ్చి శుభాకాంక్షలందచేశారు. ఇల్లంతాపూలదండలే! రాత్రి విందు.

విందు తర్వాత దాసరి పాత్రికేయులతో పదినిముషాలు ప్రత్యేకంగా ముచ్చటిస్తూ- వచ్చేసంవత్సరం మే నెలవరకు కాల్‌షీట్స్ ఇచ్చేగానన్నారు. వచ్చే మే నెల తర్వాత సంవత్సరానికి ఆరుచిత్రాలు మాత్రమే డైరెక్ట్ చేస్తారట. వాటిలో రెండు హిందీ చిత్రాలు. అవాటి నుంచి ప్రతినెలా మొదటి పదిరోజులు మ్యూజిక్ సిట్టింగ్స్ స్క్రిప్టుపనికి మాత్రమే కేటాయించానని; మాటింగ్స్ మాత్రం ఉండవని; ఆ విధంగా ప్లాన్ చేసుకొని కొంత విశ్రాంతి తీసుకుంటూ, కథను గురించి బాగా ఆలోచించే వీలు కల్గించుకొంటానని అన్నారు. అయన తారక ప్రభు బేనర్‌పై చిత్రాలను నిర్మిస్తాడటగాని, దర్శకత్వం వహించడట; అసిస్టెంట్స్‌చేత చేయిస్తాడట. తన స్వంత చిత్రాలున్నా తాను ధరించతగిన పాత్రలుంటే నటిస్తారు. ఇతరుల చిత్రాలున్నా నటించరట. ఇవీ దాసరి జన్మదినోత్సవ నిర్ణయాలు.

తన జన్మస్థలమైన పాలకొల్లులో మహిళా కళాశాల స్థాపనకు దాసరి రెండు లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఈ కాలేజికి 'దాసరి నారాయణ రావు మహిళాకళాశాల' అని పేరుపెడ్తారు. వచ్చే సంవత్సరంనుంచి కాలేజి ప్రారంభమవుతుంది.

'గోల్కొండ అబ్బులు' నిర్మాణం పూర్తయింది 'స్వయంవరం' చిత్రాన్ని పూర్తిచేసిన తర్వాత 'మేఘసందేశం' పూర్తవుతుందన్నారాయన

—

ప్రశ్నలు-జవాబులు

ఎస్. రమేష్‌బాబు నెల్లూరు

శోభన్‌బాబుపై మీ అభిప్రాయం?

• శోభన్‌బాబు 'మంచిపిల్లవాడు'! సరేనా?

బి. సురేష్‌బాబు సూళ్ళూరుపేట

రామారావు రాజకీయాల్లో ప్రవేశించారు కదా. అయన ఇప్పటికే ఒప్పుకున్న చిత్రాలేమవుతాయి?

• అయన కొత్తగా అంగీకరించిన చిత్రాలు పని ప్రారంభంకాలేదు సొంత చిత్రాలు 'చండశాసనుడు'. 'సింహం నవ్వింది' మాత్రం షూటింగ్స్ జరుగుతున్నాయి. 'పోతులూరి వీరబ్రహ్మం చరిత్ర' ముగిసింది, విడుదలవటమే తరువాయి. బెబ్బులిపులి, జస్టిస్ చౌదరి విడుదల కావలసివున్నాయి. వచ్చేసంవత్సరం ఎలక్షనవరకూ కొత్తచిత్రాల్లో నటించరాయన.

పర్జనాబేగం సూళ్ళూరుపేట

జయసుధకు పాప పుట్టిందా?

• అబద్ధం.

మాల్యాద్రి నెల్లూరు

రతీదేవి దిబాంబాయి 'రెడ్‌లైట్' ప్రాంతమా?

• 'రెడ్ లైట్' ఏరియానుంచే వచ్చింది

—తరువాయి 13 వ పేజీలో

తలనొప్పితార సుమలత!

సుమలత అనేతార తెలుగుచిత్రాల్లో అంతప్రసిద్ధి చెందలేకపోయినా మళయాళ తమిళచిత్రాలు ఎక్కువగానేవున్నాయి. 'రాజాధిరాజా' చిత్రంతో పరిచయమైన సుమలత తర్వాత కొన్ని తెలుగుచిత్రాల్లో నటించినా పెద్దపేరులేదు! ఇప్పుడు కె. విశ్వనాథ్ దర్శకత్వంవహించిన 'శుభలేఖ' చిత్రంలో నటించటంతో ఆమె తానొక ప్రముఖతారనని ఊహించుకుంటూండవచ్చు.

అన్నపూర్ణ ఎంటర్‌ప్రైజెస్ నిర్మిస్తున్న 'కలలుకనే కళ్ళు' చిత్రంలో కథానాయికపాత్రకు మేనకను బుక్‌చేశారు. ఆచిత్రం షూటింగ్ ఏప్రిల్ 19 తేదీన ప్రారంభించారు మే 17 తేదీవరకు ఒకే షెడ్యూలులో చిత్రాన్ని పూర్తిచేయాలని ప్లాన్‌చేశారు. కాని కథానాయిక మేనక తిరువేంద్రంలో ఒక షూటింగ్ ముగించుకొని మద్రాసుకు తిరిగి వస్తూండగా కారు ప్రమాదంలో గాయపడి విజయా ఆసుపత్రిలో చేరింది. ఈ ప్రమాదం ఏప్రెల్ 26 తేదీన జరిగింది. ఆమె ఒక నెలరోజులుదాకా కదలడానికి వీల్లేదని డాక్టర్లుచెప్పగా ఆమెస్థానంలో సుమలతను మేనెల 3 తేదీన బుక్‌చేశారు. 25 వేల రూపాయలకు ఎగ్రిమెంట్ రాసి రెండు వేలు అడ్వాన్స్ ఇచ్చారు.

మేనెల 3 తేదీన సుమలత షూటింగ్‌కు హాజరయింది. చంద్రమోహన్ సుమలతలపై ఒక పాట చిత్రీకరణ జరిగింది. 4 తేదీన రవనం దొరక్క పోయే సరికి ఆరోజు షూటింగ్ రద్దు చేశారు మర్నాడు అడయారులోని మీనన్ ఇంట్లో చిత్రీకరణ ఏర్పాట్లు చేశారు. నూతన్‌ప్రసాద్, చంద్రమోహన్, హరిబాబు, ప్రసాద్‌బాబు తదితరులంతా మేకప్ వేసుకువచ్చారు; కాని సుమలత మాత్రం

> కొలను
>
> బ్రహ్మానందరావు

రాలేదు. ఆక్రితం రోజే సుమలత మరో మూడువేలరూపాయలు కావాలంటే చెక్కు ఇచ్చారు. 5 తేదీ ఉదయం నిర్మాత ఊరునుంచి రాగానే సుమలత ఇంటికి వెళ్ళి చెక్కుఅందులు ఇచ్చుయివ్వబోయారు. కాని ఆమె తీసుకోకుండా, ఇచ్చిన కాల్ షీట్స్‌లో రెండు మరో నిర్మాతకుకావాలని, మరొకమూడుకూడా తాను చేసే అవకాశం లేదని, దాని విషయం తేలిస్తేనే తను వస్తానని చెప్పిందట.

గత్యంతరంలేక డైరెక్టర్ ఎం. బాలు ఆరోజు పని రద్దుచేశారు.

దర్శకుడు, నిర్మాత వెంటనే తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడయిన ఎం. ఎస్. రెడ్డిని కలిసి జరిగినదంతా వివరించారు అయన వెంటనే సుమలతకు ఫోన్‌చేసి, నిర్మాత ఆమెను చిత్రంనుంచి తొలగిస్తున్నట్లు; కాల్‌షీట్స్ ఇచ్చి షూటింగ్‌కు హాజరుకానందువల్ల నిర్మాతకు నష్టం కలుగుతూంది కాబట్టి దానికి పరిహారాన్ని చెల్లించవలసి వుంటుందని హెచ్చరించారు. నిర్మాతలు ఆమెను ఎటూ తొలగించడానికి నిర్ణయించుకున్నారు కాబట్టి అగ్రిమెంటును, అడ్వాన్సును వెంటనే పంపవలసిందని చెప్పారు. ఆమె అలాగే చేసింది.

ఇప్పుడు నిర్మాతలు ప్రొడ్యూసర్స్ కౌన్సిల్‌కు ఫిర్యాదుచేసి సుమలతవల్ల తమకు ముప్పయివేల రూపాయలు నష్టం జరిగిందని, పరిహారాన్ని చెల్లించవలసిందనీ అన్నారు.

ఇప్పుడానిర్మాతలు మరొక హీరోయిన్ కోసం అన్వేషిస్తున్నారు.

సుమలతకు ఇలాచేయటంమామూలే! ఎం.ఎస్.రెడ్డి నిర్మించిన 'తాతయ్య ప్రేమలీలలు' నిర్మాణ సందర్భంలోకూడా కాల్షీటు ఎగగొట్టినందుకు నటీనటుల సంఘంవారు వెయ్యిరూపాయలు జరిమానా విధించారు. ఆ తర్వాత మరొక నిర్మాత దగ్గర అడ్వాన్స్ తీసుకొని రెండురోజుల తర్వాత షూటింగ్‌కు రానంది!

సుమలతకు అడ్వాన్స్ తీసుకునేటప్పుడు కేవి ఆలోచనలు తర్వాత వస్తుంటాయి!

బాలచందర్ యూనిట్ ఘోరప్రమాదం

తెలుగులో కె. బాలచందర్ దర్శకత్వాన నిర్మించబడిన 'ఆకలిరాజ్యం' చిత్రాన్ని హిందీలో ప్రేమాలయ కంబైన్స్ వారు బాలచందర్ దర్శకత్వాన నిర్మిస్తున్నారు. ఈచిత్రం నిర్మాణం హిమాచల ప్రదేశ్‌లోని మనలిదగ్గర జరిగింది అక్కడ పని ముగించుకొని యూనిట్ సభ్యులందరూ మద్రాసుకు తిరిగివచ్చేందుకు ఢిల్లీవస్తుండగా, వారు ప్రయాణం చేస్తున్నబస్ కొండలోయలోపడింది. ఫలితంగా ఎనిమిదిమంది మరణించారు. 20 మంది గాయపడ్డారు మరణించినవారిలో

—తరువాయి 12 పేజీలో

నాలుగు స్తంభాలాట- హోయ్‌హోయ్

హాస్యానికి అపహాస్యానికి, నవ్వులకు నవ్వులాటలకు తేడా తెలియని జంధ్యాలతో వెగటుచెందిన తెలుగుప్రేక్షకులకి నాలుగు స్తంభాలాట, కరీఫ్ కథలో, కథనంలో ఏమాత్రం కొత్తదనం లేకపోయినా, హాస్యంలో ప్రదర్శించిన ఒరిజినాలిటీ ఈ చిత్రానికి ప్రాణంపోసింది.

నరేష్ కాలేజి విద్యార్థి; సహవిద్యార్థిని శారద ఆతన్ని ఆయస్కాంతంలా ఆకర్షిస్తుంది. వీరిద్దరి ప్రేమకు వారధి, నరేష్ స్నేహితుడు ప్రదీప్. రెండు హృదయాలే కాక, రెండుశరీరాలూదగ్గరైనసమయంలో నరేష్‌కు అభిమానసంఘంకేస్నీచేసి శారద నుంచి దూరంచేస్తాడు నరేష్ అన్న. అప్పటికే ఆమె గర్భవతి. శారదకు జరిగిన అన్యాయానికి చలించిపోయి ప్రదీప్ ఆమె మెళ్ళో తాళికట్టి, పెళ్లిల్లా మాను కొంటాడు. విచిత్రమైన ఈ సంబంధం ప్రదీప్ చెల్లెలు గాయత్రికే తెలుసు. నరేష్‌కూడా మనసుకలవని మనిషితో మానసికంగా కృంగిపోతాడు. కొన్నాళ్ళకు నరేష్ భార్య కమలకు విషంతెలుస్తుంది. అప్పటికే శారదకు పండంటిబిడ్డ. కొంత సంఘర్షణతర్వాత శారద ఆత్మహత్య చేసుకొని, నరేషునుంచి శాశ్వతంగా దూరమైపోతుంది.

తెలుగుసినిమా పగలు పార్ములాకిదికిదేమీ తీసిపోదు కాని ఈ పాడా సీదా కథను దర్శకుడు జంధ్యాల మంచినతీరు

తరువాయి 12 పేజీలో

హెచ్చరిక! మోసపోవద్దు!!

BLUE STAR

మా బ్లూస్టార్ కంపెనీ ముద్రతో మార్కెట్‌లో నకిలీ వోల్టేజి స్టెబిలైజర్లు కొందరు స్వార్థపరులు అమ్ముచున్నారు. అటువంటివికొని మోసపోవద్దు

నెల్లూరులో ఆథరైజ్డస్టాకిస్టు :

ఎయిర్ ఫ్రిజ్

రాధా థియేటర్ ప్రక్కన

జొన్నలగడ్డవారి వీధి

నెల్లూరు-1.



న్యూ మోడల్

ప్రెస్టీజ్

ప్రెషర్‌కుక్కరు

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి, నెల్లూరు

YUSUFF DRESSES

యూసఫ్ డ్రెస్సెస్

19, జలగం వెంగళరావు బిల్డింగ్స్

ట్రంకురోడ్డు, నెల్లూరు ఫోన్: 4896

మావద్ద అన్నిరకములైన రెడీమేడ్ దుస్తులు గౌన్లు, మాక్సీలు, పెద్దవారికి స్కర్ట్స్ బ్లౌజు జాకెట్లు, మినీఫ్రాక్స్, స్లైవ్‌లెస్, బాబాసూట్సు, పెద్దవారికి లాల్చీలు, లంగాలు, బనియన్లు, స్కూల్ యూనిఫారములు సరిక్రొత్త రకములు, అధునాతన డిజైనులలో వివిధ వయస్సుల వారికి అందుబాటులో లభించును.

హోల్‌సేల్ ధరలకుకూడా మా వద్ద లభించును.

కిడ్స్ లుంగీలు, అయర్‌లేడీ బ్రాసియర్స్, న్యూలుక్ బ్రాసరీలు.

వర్క్స్ ఒ-ఫాయ్ బ్రాసరీలు మా ప్రత్యేకత.

దయచేసి ఒకసారి విచ్చేయ ప్రార్థన.

రావుసాహెబ్‌లను ఎగతాళిచేస్తూ ఉగాదిబిరుదావళి!

ప్రతిఉగాదికి ప్రత్యేకసంచిక వెలువరించడం అందులో అప్పటి సాంఘిక రాజకీయ సాంస్కృతికాది రంగాలకు చెందిన ప్రముఖులను సందార బిరుద వివ్వడం 'జమీన్ రైతు' ఆనవాయితీ. అప్పుడైతే ఉగాది సంచికరావడం లేదు, వచ్చినా బిరుదులు గిరుదులజోలికి పోవడంలేదనుకోండి; కాని ఆరోజుల్లో 'ఉగాది బిరుదావళి'కి సంఏంతోఆసక్తితో ఎదురుచూస్తుండేవారట: బిరుదులిచ్చినవారూ, వెప్పుకొని పడిపడి నవ్వుకొనేవారట. జిల్లాప్రముఖులలోకూడా ఈ బిరుదులు చాలా ఆసక్తి కల్గిస్తుండేవట. తమకు ఏ బిరుదువస్తుందోనని మినుకు మినుకుమనేవారు కొందరైతే, కొందరు తమపేరు 'బిరుదావళి'లో వుంటుందో లేదోనని – విద్యార్థులు పరీక్షాఫలితాం కోసం చూచినట్లు - ఎదురుచూసేవారట. జ. రై. లో బిరుదు-అది మంచిగాగాని, ఎగతాళిగాగాని - రావడం ఒక ఘనతగా భావించేవాళ్ళు ఆరోజుల్లో చాలామంది. ఆరోజుల్లో అంతటి ప్రామఖ్యానికి

> జమీన్ రైతు
>
> తొలిసంపుటాలు

వచ్చిన ఈ ఉగాది బిరుదావళి ప్రారంభమైంది తెలుగు సంవత్సరాదినాడు కాదు; ఇంగ్లీషు సంవత్సరాదినాడు. 1935 జనవరిలో తొలిసారిగా ప్రచురించిన ఈ బిరుదావళి అనాటి బ్రిటిష ప్రభుత్వం ప్రసాదించే రావుబహదూర్ రావుసాహెబ్ వగైరా బిరుదులు, వాటికోసం మన 'ప్రముఖుల' పడే తాపత్రయంమీద ఒక సెటైర్‌గా ప్రారంభమైంది. 4-1-1935 తేది సంచికలో వెలువడిన 'నూతనవత్సర బిరుదావళి'కి ఉపోద్ఘాతప్రాయమైన ఈ వ్యాఖ్య చదివితే, ఈ బిరుదావళి ఎందుకు ఎట్లా ప్రారంభమైందీ తెలుస్తుంది. "పాడు పడిన పెరీడ్‌పూర్ (పాతపల్లి, కొత్తఢిల్లీల మధ్య)" "నుండి జనవరి 1 తేది వెలువడినవార్తగా విడ్రిస్తూ, బిరుదుల దురదరాయుళ్ళను ఎట్లా ఎగతాళి పట్టిస్తున్నారో చూడండి-

"ఈ సంవత్సరము సంవత్సరాది బిరుదములకై చూపబడిన ఉనందోత్సాహములు ఎన్నడునుప్రదర్శింపబడలేదు. అంధ్రులు ముఖ్యముగా నెల్లూరువారు. ఎక్కువ భాగ

—కొరవ 11 పేజీలో

నీళ్లు.. నీళ్లు

(4 పేజి కొరవ)

చేసి పథకం ప్రారంభించాడు. ఎందుకు? పరమదండగ. పైపులు లీకేజీలు. నీళ్ళు అందనేలేదు. ట్యాంకు కట్టినరోజు నుండి మూలబడివుంది.

ఇట్టేపాడు పరిస్థితి మరీ దారుణం. ఎ.సి. సుబ్బారెడ్డిగారు బ్రతికున్నరోజుల్లో, ఆయన పుణ్యమాని మంచినీటి పథకం వచ్చింది; దానికి ఆయనే పునాదిరాయి వేశారు. అప్పట్లో దానిఖర్చు 50 వేలన్నారు. పనిపూర్తిచేశారు. కానీ మంచినీళ్ళుమాత్రం గ్రామస్థులు నోచుకోలేకపోయారు. పథకం బాగానే తయారైంది కానీ, దాహార్తులకు బుద్ధిరావాలికదా? ఇది సర్కారువారి సొమ్ము: [illegible] రింపటం [illegible] కోరి [illegible] వేసి [illegible] [illegible] అయింది [illegible] పోయారు [illegible] పథకం [illegible].

కరటంపాడు [illegible] ట్యాంక్ మూలబడివుంది [illegible] ఒక [illegible] నీళ్ళు వస్తుంటాయి [illegible] కొళాయిలు [illegible] కొళాయిల నీళ్ళే గతి!

మొత్తమ్మీద అల్లూరు తాలూకాలో మంచినీటి పథకాలన్నీ అస్తవ్యస్తంగానే వున్నాయి. లక్షలు ఖర్చుచేసికూడా ప్రజలకేమాత్రం ఉపయోగకరం కాకపోయాయంటే, మన ఘనత వహించిన ప్రభుత్వంవారి పథకాలు ఎంత దివ్యంగా అమలు జరుగుతుందీ ఊహించుకోవచ్చు.

—

నాయుడుపేట గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

ఆర్. ఓ. సి. నెం. 21/81 ఎ-1 తేది 13-5-82

నెల్లూరుజిల్లా, నాయుడుపేట తాలూకా, నాయుడుపేట గ్రామపంచాయితీ వారు ఈ క్రింది పనులు చేయుటకు, 27-5-82 తేది శుక్రవారము ఉదయం 11 గంటల వరకు సీల్డుటెండర్లు కోరడమైనది. టెండర్లు అదేదినము ఉదయం 11-30 గంటలకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు నిర్ణీత ధరావత్తును రొక్కరూపమున చెల్లించి, రశీదు పొంది టెండరు వెంట జతపరచి దాఖలు చేసుకొనవలయును ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో విచారించి తెలుసుకొనవచ్చును.

వ నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	ధరావత్తు రూ.
1.	రాజగోపాలపురంలోని స్కూలు రోడ్డుకు ప్రక్కనగల డ్రైనుకు స్పెషల్ రిపేర్లు మరియు క్రొత్త డ్రైను నిర్మించుట	రూ. 20.000/-	1000/-
2.	చేరిపేట చర్చినుండి స్మశానము వరకు గల రోడ్డును స్పెషలు రిపేర్లు చేయుట	20.CC0/-	1000/
3.	[illegible]వీధిలోగల రోడ్డకు ఇరు ప్రక్కల డ్రైను నిర్మించుట	15.000/-	750/-
4	రాజగోపాలపురము వీధిలోని దక్షిణం తట్టుగల 2వ వీధికి డ్రైను నిర్మించి రోడ్డు వేయుట	12.000/-	600/-
5	రాజగోపాలపురము వీధిలోని ఆంజనేయ స్వామి దేవాలయం వీధిలోగల రోడ్డును స్పెషల్ రిపేర్లుచేసి, డ్రైను నిర్మించుట	10.000/-	500/-
6.	అగ్రహారపేటలో యం. పి రాస్వామి ఇంటినుండి డ్రైనునిర్మించి మెటలురోడ్డు వేయుట	10,000/-	500/-
7.	చెరిపేటలో [illegible] ఇంటినుండి ప్రస్తుత డ్రైను వరకు డ్రైను నిర్మించుట	10,000/-	500/-
8	[illegible]పేటలో [illegible]రామమ్మ ఇంటి నుండి A.L.C M. ప్రహరీగోడవరకు గల డ్రైనును రిపేరుచేసి రోడ్డువేయుట	10,000/-	500/-
9.	[illegible] కేశవులు శెట్టి ఇంటినుండి గాదిరెడ్డి హనుమంతరావు ఇంటివరకు డ్రైను నిర్మించుట	6,000/-	300/-
10.	రాజగోపాలపురము [illegible] నుండి [illegible] ఇంటి నుండి అగస్త్యరెడ్డి రాజమ్మ ఇంటివరకు డ్రైను నిర్మించుట	4500/-	225/-
11.	రాజగోపాలపురములోని దక్షిణంతట్టు గల 1వ సందు యందు డ్రైనునిర్మించి రోడ్డును గ్రావెలు వేయుట	4000/-	200/-
12	[illegible] ఫిల్లరు పాయింటు వేయుట	2000/-	100/-
13.	లోతుగుంట గిరిజన కాలనీలో ఫిల్లరు పాయింటు వేయుట	2000/-	100/-

టి. రమణయ్య
కార్యనిర్వహణాధికారి

నాలుగు స్తంభాలాట

(9 వ పేజి కొరవ)

మాత్రం [illegible]. ఈ చిత్రంలో కథాబలంకంటే, సన్నివేశబలమే ఎక్కువ. సన్నివేశ చిత్రీకరణలో దర్శకుడు ఎంతో మెళకువ ప్రదర్శించినట్లున్నాడు; అందువల్లనే అవి హాస్యానికి దగ్గరగా వాస్తవానికి సమీపంగా [illegible].

కారణ [illegible] చేసిన [illegible] ఏయమే! ఆమె [illegible] ఎప్పుడూ [illegible] కారిద [illegible] ప్రేక్షకులనే ఎక్కువగా ఆకర్షి వాడు.

ప్రదీప్‌తండ్రి, [illegible] ప్రత్యేకమైన పాత్రలు. [illegible] చెప్పడం, [illegible] దాన్ని. [illegible] హసిత: [illegible] అతన్ని వదలలేని [illegible] స్త్రాది. [illegible] సహజమైన హాస్యాన్ని సృష్టించారు దర్శకుడు! [illegible] నిర్వచనం, [illegible].

ఈ చిత్రంలో [illegible] కన్పించే మరొక ప్రత్యేకత - [illegible] ఎన్నిక. [illegible] ముగ్ధమనోహర [illegible] తెలుగు ప్రేక్షకులకు [illegible] రిలీఫ్. కారద (పూర్ణిమ), [illegible] గాయత్రి, నరేష్ ప్రదీప్.... ఈ పాత్రలన్నింటికీ నుసులేత ముఖాలను, నూనూగు మీసాలను ఎన్నుకొన్నాడు దర్శకుడు. పాత్రపురాలలో సహజసిద్ధంగా, వయస్సుకు తగినట్లు కన్పించే యవ్వనం, లేతదనం ఆ పాత్రలకు నిండుదనం చేకూర్చాయి.

అఖిని నన్నివేశమొక్కటే ఈ చిత్రానికి పెద్ద దిష్టిచుక్క. కొరత చిత్రమ్మాతలు [illegible] ఆమె [illegible] అందరూ [illegible] [illegible] ను [illegible]. అమె [illegible] పెట్టే వుండేకన్నవేశం.

పాటలు చెప్పుకోదగ్గవికావుకాని, మాటలుమాత్రం బాగున్నాయి.

-ప్రసాద్

సినిమా

(9 వ పేజి కొరవ)

కెమెరామన్ లోకనాథ్ తమ్ముడు, అని స్టైల్ అయిన సురేష్ ఒకరు.

షూటింగ్ ముగించుకొని దర్శకుడు కె. బాలచందర్, కమలహాసన్ విమానంలో మద్రాసుచేరారు. రాగానే వారికి ఈ వార్త అందింది.

గాయపడినవారూ మరణించినవారందరూ అనేకాలల్లో అసిస్టెంట్లుగా పనిచేస్తున్నవారు, లైట్‌బాయ్స్‌మొకరైనవారు.

[illegible] నిర్మించే ప్రతి చిత్రానికి ఏదో విపత్తు జరగటంతప్పదేమో అనిపిస్తుంది - ఇంతకుముందు వీరునిర్మించిన "కా" చిత్రంలో గుర్రాలు చనిపోయాయి. స్టంట్‌వారికి గాయాలుతగిలాయి.

—

'మైనర్' శానిటరీ వేర్: జర్మనీవారి సహకారంతో తయారైనది స్వచ్ఛమైన తెలుపు, అద్దమువంటి నునుపుకలది. 25 శాతం డిస్కౌంట్‌తో లభించును.

విపిటి గ్లేజ్డ టైల్స్ : అతి తక్కువ ధరలో మంచి క్వాలిటీగల విపిటి గ్లేజ్డ్ టైల్స్‌తో కిచెన్, బాత్‌రూమ్‌లను డెకొరేట్ చేయండి.

వివిధ రకముల ప్లయివుడ్, సన్‌మైకా సరసమైన రేట్లకు లభించును.

హాలీవుడ్ సన్‌మైకా. ఇండెకారు రూ. 6-75

ఎ. వెంకటేశ్వర్లు అండ్ సన్స్

ట్రంకురోడ్ — నెల్లూరు.

ఫోన్ : 5002

మీ బాబుకు 3 సంవత్సరాలు నిండాయా?
ఏ పాఠశాలలో చేర్చాలా అని మీరు ఆలోచిస్తున్నారా?
మీ ఆశలకు అనుగుణ్యంగా- మీ బిడ్డను తీర్చిదిద్దగల విద్యాసంస్థ-

శ్రీ శారదానికేతన్

(నర్సరీ నుండి 7 వ తరగతి వరకు)

పాతవూరు : కావలి

ప్రాచీనసాంప్రదాయ పద్ధతులలోని పటిష్ఠత, ఆధునిక పద్ధతులలోని వైజ్ఞానికతల మేళవింపులో రూపొందింపబడ్డ ఆదర్శ విద్యావిధానంతో సమర్థవంతంగా నిర్వహింపబడుతున్న మేటి విద్యాసంస్థ-

శ్రీ శారదానికేతన్

అడ్మిషన్లు ప్రారంభం : 4-6-82

హాస్టల్ వసతిగలదు.

5 వ తరగతి వరకు ప్రభుత్వముచే గుర్తించబడినది.

వివరములకు : కరెస్పాండెంట్

శీలం లోపిస్తే

(3 వ పేజీ తరువాయి)

విధం కూడా రాజకీయంగా ప్రతిఫలాన్ని యిస్తుందని గ్రహించారు. అందువలన నైనా తమ టికెట్ పొద్దులను ఎట్లయినా సమాధానపరచుకుంటుంది.

అమెరికా - రష్యాల నిరాయుధీకరణ వాదాలకు అంతేలేకుండా వున్నది. ఇందుకు విరుగుడుగా ప్రజానిధులు ఉభయ దేశాలనుంచి కలుసుకుని కృషి చేస్తున్నారు. వీరి కృషి ఫలితం గమనించదగినది.

ఫాక్‌లాండ్ పరిష్కారం కేవలం కల్పించుకో బడినది ఒక సమాధానం రాలేదు. లోకంపోకడకు ఈ పార్టీ ఎందుకూ పనికిరాదు.

ఇరాక్-ఇరాన్ యుద్ధం, లోకానికి సంబంధించినంతవరకు, జరుగుతున్నదో లేదో ఎవరూ పట్టించుకోక యుద్ధం చేసేవారే ఇప్పటి మధ్యవర్తుల ద్వారా యుద్ధ విరమణకు పూనుకుంటున్నారు.

ఇరాన్‌లోని ఉన్మాదం ఇక నిర్వీర్యంగా పాగలేదు. ఆఫ్ఘనిస్థాన్ విషయంలో పట్టినపట్టు సడలలేదు. పాకిస్థాన్ ఇరాన్ అవసరాన్ని వదిలించుకోలేకపోతున్నది. పన సమ్మానంతో ఎప్పటికీ వుండనే వున్నది.

ఆఫ్ఘనిస్థాన్‌లో, పోలాండులో రష్యాధోరణిని అరికట్టే శక్తి అమెరికాకు లేదు. సెంట్రల్ అమెరికాలోని కల్లోలాన్ని అపేశక్తి లేదు. ఒకదానికొకటి ఒకటి అమెరికాను గురించి గట్టిగా నిందలు వేసుకుంటున్నవి.

ఇటువంటి విచిత్రమైన ప్రపంచ పరిస్థితిలో మన ముందడుగు వేయవలసివున్నది. పరీక్ష అతి కఠినమైనది.

— —

తొలిసంపుటాలు

(10 వ పేజీ తరువాయి)

మును అనుభవింపగల్గుట ముదావహము. కొండంతఆశతోయుండిన ఇద్దరు పెద్ద మనుషులు మంచమెక్కిరి. పోయిన పదేళ్ళుగా తనపేరు లిస్టులో వెదకుచుండిన ఒకపెద్దమనిషి ఇక బిరుదము నకుగా వుద్యోగాలకాళ్ళు పట్టుకొనరాదని తీర్మానించుకొన్నారు. కొందరు చిన్నపని మూర్తిత్రిప్పి. ప్రతిపక్షులకువచ్చిన పెద్ద వాటికి బాధపడక, లేకమందు చేసిన వారిని తూర్పారబట్టుచున్నారు. ఒకరు బిరుదమునకుగా విందులకు ధనమంతా వెచ్చించి, బిరుదము ఇలాపాల్ వెన్ని నోటీసు ఒకేనాడు వచ్చుటచే విలపించుచున్నారు!

"మనరాష్ట్ర బిరుదములు మాత్రమే మురిపించుచున్నాము. ఉదారభావావాదులైన దొరలిచ్చిన బిరుదములుగుటచే ఇందు వంకరసమాసములుగల" వుఅంటూ నాటి ప్రముఖులు కొందరికి బిరుదులిచ్చారు. అన్నీకాదు-వాటిలో కొన్నిట్ని మాత్రం చూడండి-

ఆర్. ఎల్. రెడ్డిగారికిచ్చిన బిరుదు అప్పటికే కాదు, ఇప్పటికీ అప్పటంగా నొప్పిస్తుంది-అది "సర్వవిధ స్థానాక్రమణ తృష్ణాసముద్ర".

ఎ. సి. సుబ్బారెడ్డి - "హడావిడి రాజకీయరంగ విహారచర్య"

బెజవాడ గోపాలరెడ్డిగారి బిరుదు కూడా అనాటికి ఈనాటికి సరిపోయేదే- "దినైక గ్రామవాన యాత్రాప్రియ" ఇక దివ్వా రామిరెడ్డిగారు "సైన్సురేడియో జ్యోతిష మిశ్రిత కీర్తకమధురాంధ్ర మహాకవి" అట! ఎంతబాగుందో చూడండి. బెజవాడ రామచంద్రారెడ్డిగారు "ప్రతిపక్ష పక్షీకరణ తంత్రప్రవీణ". రేబాల పట్టాభి రామరెడ్డిగారు "అస్థిర రాజకీయ పక్ష పోషక" పొణకా గోవిందరెడ్డిగారు "భావిఎన్నిక పరాజయజ్ఞాని."

కాశీనాథుని నాగేశ్వరరావు "సర్వవిధ బిరుద ప్రియ" డట. రంగాగా కమ్యూత్రం తెలుగు లేమిలేకుండా "జమీందారీ భయంకర" అని పడలేదారు. భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు "ఇరమ్య రెన్నో ధర్మావిపర్యావిధానవిదుషు"ట.

కట్టమంచి రామలింగారెడ్డిగారికి "అమూల్యావకాశ తృణీకరణ కిరాతక" అని;

NOTICE OF DISSOLUTION FOR PUBLICATION

Notice is hereby given on this 10th day of May 1982 that the Partnership hither to subsisting as per the Partnership deed dated 4-8-1980 among;

1. Sri Mekala Chinnaiah, S/o Meeraiah,
2. Smt. Gottegundala Vijayalakshmi W/o AnkiReddy
3. Smt. Gottegundala Indiramma, W/o Ravi Devi Reddy.
4. Sri Gottegundala Penchala Reddy S/o Narasa Reddy.
5. Smt. Rachagolla Padmavathamma, W/o Venkaiah

has been dissolved by mutual consent with effect from 10-5-82. All debts due to the late partner ship shall be received by Sri Mekala Chinnaiah and Smt. Rachagolla Padmavathamma who have been authorised to give full discharge therefor. All monies owing by the old Partnership shall be paid by the said Sri Mekala Chinnaiah and Smt. Rachagolla Padmavathamma.

Signatures ;
1. Sri Mekala Chinnaiah
2. Smt. Gottegundala Vijayalakshmi
3. Smt. Gottegundala Indiramma
4. Sri Gottegundala Penchala Reddy
5. Smt. Rachagolla Padmavathamma

అనంతశయనం అయ్యంగారికి" ఆషామిత అదృష్ట సేవకా ప్రియపుత్రి" అని బిరుదులిచ్చారు. తమాషా యేమిటంటే ఈ బిరుదావళిలో రామానాయుడుగారు తన మాదకానే జోక్ వేసుకొంటూ బిరుదునిచ్చుకోవడం. అది-"వెంకటగిరి సంస్థాన వృషభ సేవా".

— —

గోండంతదీపం

(3 వ పేజీ తరువాయి)

ముద్రలు పెట్టగల్గింది.

ఈ మాముద్దుబాలను గొప్పకర్తను చేయాలనే దృఢసంకల్పంవుంది డాక్టర్ అంజిరెడ్డిగారికి. ముద్దుమురిపెంగా నాట్యం నేర్పించడంకాదు; అదే జీవితలక్ష్యం కావాలనేదీక్షతో నేర్పిస్తున్నారు. దానికితోడు అమెలో ప్రతిభ, శ్రద్ధ కూడా వున్నాయి. ఎవరైనా వృద్ధిలోకి రావాలంటే గుర్తింపు తెచ్చుకోవాలంటే అంతకన్నా ఏమికావాలి?

— —

ప్రశ్నలు

(9వ పేజీ తరువాయి)

షేక్ షకీర్‌సాహెబ్ — కలిగిరి

ఈ పాత్రకు ఈమెకాకుండా మరొకరైతే బాగుండేది అనే భావం కలగనివ్వకుండా నటించినవాళ్ళలో ఆరోజుల్లో సావిత్రి. ఈరోజుల్లో జయసుధ. మీరేమంటారు?

• మీ అభిప్రాయంలో పూర్తిగా ఏకీభవిస్తాను.

కాటంరెడ్డి ప్రభాకరరెడ్డి — కోవూరు

ఎన్.టి.ఆర్. స్థాపించిన తెలుగుదేశం పార్టీని చిత్రంగా నిర్మిస్తున్నారా?

• తిరుపతిలో జరిగే సదస్సును చిత్రీకరిస్తారు. ఇది మే 28వ తేదీన జరుగుతుంది.

సి.ఎస్. మురళీకృష్ణ — నాయుడుపేట

ఇది సిన్మా కాదు - ఆనందబాష్పాలు అని ఏదన్నా డైలాగ్ చెప్పడం తెలుగు చిత్రాలలో మామూలు- ఇదేమి పద్ధతి?

• అలాంటి సందర్భాలు మన తెలుగు చిత్రాల్లో ఉంటున్నాయి. ఎదుటి పాత్ర నమ్మాలని ఉద్దేశ్యం!

సోమా వెంకటసుబ్బయ్య — మాముడూరు

జయప్రద పెళ్ళి గొడవ ఏమైంది? ఆమె భర్తనని చెప్పుకొనే రామకృష్ణగౌడ్ ఎవరు?

• ఈ విషయం ఇదివరకే వివరంగా రాశాను.

కె. అరుణ — నెల్లూరు

ఇప్పటి సినిమాలు చూస్తుంటే ఇల్లు గుర్తుకు వస్తుంది; పాత సినిమాలు చూస్తుంటే ఏదీ గుర్తురాదు. ఏమిటి వ్యత్యాసం?

• అందుకే ఓల్డ్ ఈజ్ గోల్డ్ అన్నారు.

పి. రవీంద్ర — నెల్లూరు

తెలుగులో ప్రఖ్యాత నటి ఎవరు?

• జయసుధ!

ఎం. విజయకుమార్ — నెల్లూరు

బంగారుకానుకలో చిత్రీకరించిన ప్రేమ బృందావనం పాటను ఇంకొక చిత్రంలో ఇరికిస్తున్నారట, నిజమేనా?

• ఆపాట అప్పటికిఅవసరమనుకున్నారు తర్వాత ఏ చిత్రంలోనైనా వాడుకోవచ్చు.

ఎస్. మురళీకృష్ణారెడ్డి — చేటుకూరు

గాయకుడు ఆనంద్ పరిశ్రమలో నిలదొక్కుకోలేక పోవడానికి కారణం?

• ప్రస్తుతానికి బాలసుబ్రహ్మణ్యం తాకిడికి తట్టుకోవడం కష్టం

— —

నోటరీ
నెల్లూరు జిల్లా.
పేటెంట్సు ట్రేడుమార్కులు
రిజిస్ట్రేషన్లు ధృవపరచుటకు నియమింపబడినవారు :
శ్రీ సి. పాపారావునాయుడు
అడ్వకేట్ అండ్ నోటరి
పాత పోలీసుస్టేషను ఎదురుగా
మూలపేట-నెల్లూరు

టైలరింగ్‌లో
నిపుణతకు-
అన్నిరకముల
రెడిమేడ్ దుస్తులకు
భరణీస్
16/44, మేడమీద
ట్రంక్‌రోడ్-నెల్లూరు.
ఫోన్ : 3444.

రాయవరపు శంకరయ్య అండ్ సన్సు
క్లాత్ మర్చంట్స్
ఫోన్ : 3138
ట్రంకురోడ్డు - నెల్లూరు

14-5-1982 తేదిన జరిగిన బెనిఫిట్ స్కీము డ్రాలలో గెలుపొందినవారి వివరములు

1) గ్రూపు నెం. 30, డ్రా నెం. 12 గెలుపొందినవారి నెం. 95 యం. పద్మావతి 16/187 ముంగమూరివారివీధి, నెల్లూరు.

2) గ్రూపు నెం. 31, డ్రా నెం. 8 గెలుపొందినవారి నెం. 90, యజ్ఞావజ్ఝల లలితగారు. పశుపతివారివీధి, నెల్లూరు.

3) గ్రూపు నెం. 32, డ్రా నెం. 5 గెలుపొందినవారి నెం. 80, యం. మధాకరు c/o యం. కళ్యాణరామయ్యగారు టీచరు, వగ్వేకల్లి.

4) గ్రూపు నెం. 33, డ్రా నెం. 4 గెలుపొందినవారి నెం. 100, ఎం. శంకర సుబ్రహ్మణ్యం, c/o చంద్రభవన్, ట్రంకురోడ్డు, నెల్లూరు.

20-5-82 తేదీన జరిగిన బెనిఫిట్ స్కీము డ్రాలో గెలుపొందినవారి వివరం

34-వ గ్రూపు డ్రా నెం 1-డ్రా విన్నరు నెం 95 వారణాసి మంజీర భార్గవి D/o. వి. శేషగిరిరావు 16/402 అత్తిలోట అగ్రహారం, నెల్లూరు

మరా: ప్రస్తుతము 35వ గ్రూపు జరుగుచున్నది. గనుక మెంబర్లుగా చేర గోరుతున్నాము.

పేదూరు గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

ఇందుకూరుపేట తాలూకా పేదూరు గ్రామపంచాయితీకి 4 అడుగుల ఫిలిప్స్ కవరింగుతోటి ట్యూబులైటు సెట్లు 9 (బల్బు, చాక్, స్టార్టరు పైపు 3" వైరు 4 మీటర్లు, క్లాంపులతోటి) సరఫరా చేయుటకు రు. 25/-లు ధరావత్తు చెల్లించిన ఆథరైజ్డు డీలర్లనుండి 3-6-82 తేదీ ఉదయం 8 గంటలలోగా సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరములకు పంచాయితీ ఆఫీసునందు తెలుసుకొనవచ్చును.

—టి. శివకోటారెడ్డి
సర్పంచ్

ఆల్విన్
రెఫ్రిజిరేటర్



ఏకైక డీలర్లు
బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి, నెల్లూరు
ఫోన్:

వేలం ప్రకటన

నెల్లూరు సబార్డినేటు జడ్జి కోర్టులో

I. A. No. 106 of 82
I. A. No. 105 of 82
O. S. No. 83 of 80

State Bank of India, Kovur represented by its Branch Manager —Plaintiff

M/s. Vinayaka Fertilizers, Nellore, represented by its Partners —Defendents

పై కోర్టు ఉత్తర్వు ననుసరించి క్రింది షెడ్యూలులో కనపరచిన ఆస్తిని క్రింద సంతకము చేసిన కమీషనరు గారిచే 2-6-82 తేది మధ్యాహ్నం 12 గం. నుండి 2 గం. లోగా స్టాకు ఉన్న చిరునామాలో ఆంధ్రప్రదేశ్ స్టేటు వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వద్ద బహిరంగముగా యీ క్రింది షరతులకు లోబడి వేలం వేయబడును.

1. వేలం రోజున ఉదయం 10 గం. నుండి 12 గం. వరకు ఆంధ్రప్రదేశ్ స్టేటు వేర్ హౌసింగ్ కార్పొరేషనువారి అధీనమునందు వుంచబడి స్టాకును తనిఖీ చేసుకొనవచ్చును మిగతా రోజులలో పై ఆఫీసు పనివేళ వేళలలో కమీషనరు అనుమతిపొంది స్టాకును పరిశీలించుకొనవచ్చును.

2 వేలములో పాల్గొనువారు కమీషనరు వారివద్ద వేలం జరుగు రోజున ఉదయం 10 గం. నుండి మధ్యాహ్నం 12 గం. లోగా రు 500/-లు ధరావత్తు చెల్లించవలెను. వేలంలో హెచ్చువారికి వారివారి ధరావత్తు పైకము వాపసు చేయబడును.

3. వేలం వాయిదా వేయుటకు, పాట సంతృప్తికరముగా లేనప్పుడు వాయిదా వేయుటకు కమీషనరుకు హక్కు కలదు.

4. వేలంపాట పూర్తికాగానే పాటదారు పాట మొత్తమును చెల్లించవలెను. లేనియెడల ధరావత్తు కోల్పోవుదురు. పాట పూర్తికాగానే పాటదారు స్టాకును తన స్వాధీనము చేసుకొనవలెను.

— షెడ్యూలు —

1. 20 బస్తాలు ఫాక్టమ్ ఫాస 16 : 20 ఎరువు.
2. 20 బస్తాలు సూపర్‌ఫాస్ఫేటు ఎరువు
3. 30 బస్తాలు 20 : 20 ఎరువు

—యం. హనుమంతరావు
అడ్వకేటు/కమీషనరు
18/385, సంతపేట... నెల్లూరు.

జిల్లావార్తలు

(5 వ పేజి కొరవ)

లారీలకు ఒక్కలారీని పట్టుకుంటే మహా ఎక్కువ. ఇవలీ అంకెలు. అర్థంకుల వల్ల ఎవరు లాభ పడుతున్నారో. ఎవరు లక్ష లార్జిస్తున్నారో ప్రభుత్వానికి బొత్తిగా పట్టడంలేదు. రైతు నోరుకొట్టి దళారులు, అక్రమవ్యాపారులు బొక్కసాలు నింపుకోడానికే ఈ అంకెలు ఉపకరిస్తున్నాయి.

ఆత్మకూరు డిగ్రీకాలేజి- తలో పకాలేనా?

కొండంత రాగంతీసి కూసిన కుమ్మవడం పాడినట్లుంది ఆత్మకూరు డిగ్రీ కాలేజి ప్రయత్నం. ఎమ్మెల్యే డాక్టర్ వి సుందరరామరెడ్డి కాలేజికోసం చాన్నాళ్ల నుంచి ప్రయత్నిస్తున్నారు. స్వర్గీయ మునస్వామినాయుడు ఇచ్చిన 50 వేల రూపాయలేకాక, కొంతమంది కాంట్రాక్టర్ల దగ్గర కూడా డబ్బులిచ్చారు. అయితే ఎంత కాలానికీ అది తెగతెగకపోవడంతో డబ్బు వాపసు యిచ్చేశారట.

ఆ తర్వాత మొన్న 5 తేది వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి ఒక ప్రతినిధి బృందం వచ్చిందట. డిగ్రీ కాలేజి స్థాపనావకాశాలు పరిశీలించడానికి వచ్చారు వారు. ఐతే అప్పుడు ఎమ్మెల్యే వూళ్ళో లేరు. సమితి రాజా శ్రీ జి. తిరుపతి నాయుడు దగ్గరకు ప్రతినిధిబృందం పోలేదట. నాయుడు కాలేజి కమిటీ అధ్యక్షుడు అయినప్పటికీ కనుకోకుండా, ఇక కాలేజి వివరాలెవరికి తెలుస్తాయి? ఎట్లా తెలుస్తాయి? వచ్చినప్రతినిధులు వచ్చినదారినే వెళ్ళారు- అంతే!

ఇప్పుడు కనీసం రెండులక్షలైనా లేనిదే ఈ ఏడాది కాలేజి స్థాపన అసాధ్యం. ఆ డబ్బు సమకూర్చే మార్గమూ లేదు-అందుకు గట్టి ప్రయత్నమూ ఉన్నట్టులేదు. అంటే ఈ ఏడాదికైనా కాలేజికి శిలాదకాశివ్వ పట్లే. ఆరంభశూరత్వం అంటే ఇదేకదా!

ఆత్మకూరు ఆరోపణ: వివరణ

ఆత్మకూరు ఎ. సి. మెమోరియల్ అప్పర్ ప్రయిమరీ స్కూలు హెడ్మాస్టర్ శ్రీమతి సరోజనమ్మమీద కొందరు ఉపాధ్యాయినులుచేసిన ఆరోపణలు నిరాధారమైనవిగా తేలింది. ప్రభుత్వం నుండి 28 వేల రూపాయలు గ్రాంటువచ్చిందని దాన్ని తమకివ్వాల్సిన జీతభత్యాలకు వినియోగించకుండా, ఆమే కాజెయ్యాలని ప్రయత్నిస్తూందని ఉపాధ్యాయినులు ఆరోపించారు. కాని యిప్పుడు వారామాట మీద నిలబడటంలేదు. కొందరైతే అదంతా అబద్ధమంటున్నారు; స్కూలు అభివృద్ధి చూసి ఓర్వలేనివాళ్ళు సరోజనమ్మమీద అకసుతో బురద చల్లడానికి నీలాపనిందలు వేస్తున్నారంటున్నారు.

ఇదంతా చూస్తుంటే మాకనిపిస్తుంది- ఆ స్కూలుకు రాకరాక గ్రాంటురావడంతో రకరకాల అపోహలకు ఆస్కారం కల్గినట్టుంది. టీచర్లు తమకు రావల్సిన జీతభత్యాలు సరిగా వస్తాయో రావో నని అనుమానించినట్టున్నారు. దాంతో వాళ్ల తొందరపడి 'స్వాహా' ప్రయత్నమంటూ ఆరోపణలకు దిగినట్టున్నారు. అసలింత దాకా గ్రాంటే రాలేదు: మరి స్వాహా అంటూ టీచర్లే పడిపడడమేమిటి?

పడుగుపాడు కరెంటు చోరీలు

పడుగుపాడు ప్రాంతంలో ఎలక్ట్రికల్ కండక్టర్ తీగె దొంగతనాలు విపరీతంగా జరుగుతున్నాయి. దొంగతనాలంటే,డబ్బు దస్కం, లేకపోతే చెంబూ తపేలా పోతుండేవి వెనకటి రోజుల్లో. ఇప్పుడు నాగరికతతోపాటు దొంగతనాలు కూడా అధునాతనమైపోయినట్టున్నాయి. కాకపోతే విద్యుత్ తీగెలు దొంగిలించడమేమిటి చెప్పండి?

పడుగుపాడు ప్రాంతంలో యిటీవల ఆరు ఏడు చోట్ల మొత్తం దాదాపు 50 కిలో మీటర్ల కండక్టర్ దొంగతనంగా కాజేసివుంటారు. ఇటువంటి చోరీలకు అంతే గతి వుండదు. పోలీసు రిపోర్టు యిచ్చేవాళ్ళుండరు; ఇచ్చినా విచారించేవాళ్ళు వుండరు: విచారించినా దొంగలు దొరకడమంటూ వుండదు; దొరికినా సొత్తు తిరిగి రావడమంటూ జరగదు. కాబట్టి విద్యుత్ శాఖీయులను ప్రాధేయపడి మళ్లీ కొత్త తీగె వేయించుకోవడం తప్ప గత్యంతరం లేదు.

సోమశిల ఆశ్రమంపై రాజుపాలెం ఆరోపణ

కుల్లూరు పంచాయతీకి చెందిన రాజుపాలెంలో ఐదు ఎకరాల తాటిచెట్లకోపును సోమశిల తిరుపాలరెడ్డి ఆశ్రమానికి ప్రభుత్వం దఖలు చేయబోతున్నదట. కలెక్టరు ఈ మేరకు ఉత్తర్వుకూడా చేశారట.

అయితే గ్రామంలోనివసకులకు ఇదొక్కటే ఆధారమని, ఆశ్రమానికి కూడా ఇది కొలదూరంలో వున్నదని, అందువల్ల ఈ భూమిని ఆశ్రమానికివ్వడం అన్యాయమని గ్రామస్థులంటున్నారు. కలెక్టరు ఏవారించాలి!

కలెక్టరు కార్యక్రమం

కొత్తగా రావడంవల్లకాబోలు, కలెక్టరు కుమారి కె. సుజాతారావు కార్యక్రమమంతా సమీక్షాసమావేశాలే. ఇంకొక విశేషం- ఆమె అధికార కార్యక్రమాలు ఉదయం 7 గంటలకే మొదలుకావడం. ఈవారం కార్యక్రమాలివీ-

22 ఉదయగిరి, ఆత్మకూరు, వింజమూరు సమితులలో మంచినీళ్ళ సమస్య, తదితరాల సమీక్ష; 23 24 ఆఫీసు; 25 డి. ఆర్ డి ఎ. సమీక్ష; 26 నెల్లూరు, 27 కావలి, 28 గూడూరు డివిజనల్ సమీక్షాసమావేశాలు; 29,30 31 ఆఫీసు.

వాగణం వివరణ

వాగణం రోడ్డు విషయమై మే 7 తేది సంచికలోవచ్చినవార్త సరికాదని సర్పంచ్ శ్రీ డి. పోలయ్య వివరణ పంపాడు. ఈ గ్రామానికి కిప్పటిదాకా రోడ్డే లేదట. ఇప్పుడు హరిజనవాడ మీదుగా వాగణం నుండి రాజుపాలెం వరకు రోడ్డు మంజూరైందట, పని జరుగుతున్నదని- అది గిట్టక తనపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని సర్పంచ్ అంటున్నాడు.

సూళ్లూరుపేట అబంధం రోడ్డు!

శ్రీహరికోట పుణ్యమా అని సూళ్ళూరుపేటకు జిల్లాలో ఎక్కడలేని ప్రాముఖ్యం వచ్చింది. ఐతే ఏం లాభం, మా వూరు పేరుగొప్ప, ఊరుదిబ్బ అన్నట్లుందని శ్రీ వల్లిపిరి వెంకృష్ణారెడ్డి అంటున్నాడు. గ్రామంలో వుండెది ప్రధానంగా రెండే రెండు వీధులు. ఒకటి బాపూజీవీధి; రెండు కచేరీవీధి. బాపూజీ వీధిని అరటిపండ్లు, కూరగాయల బండ్లు సగానికిపైగా ఆక్రమించేస్తున్నాయి; మనుషులకు. వాహనాలకు సందేలేదు. కచేరీవీధి కూడా శ్రీహరికోట వాహనాలతో కిటకిటలాడిపోతుంది. ఈ ట్రాఫిక్ రద్దీవల్ల గ్రామస్తులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

ఉన్న రెండురోడ్లుకూడా క్రమపద్ధతిలో పెట్టలేకపోతే, ఇక పంచాయతీ ప్రతినిధులు పోలీసు అధికారులు దేనికండీ, దండగ అంటున్నాడాయన. జవాబు చెప్పేది!

కావలి పెన్షన్ అన్యాయం!

చనిపోయిన ఉపాధ్యాయుల భార్యలకు నెలకి రు. 100 ల లెక్కన కుటుంబ పెన్షన్ ఇవ్వాలన్న ప్రభుత్వ ఉత్తర్వు కావలిలో అమలుకావటం లేదట; ఒక్కరికికూడా పెన్షన్ రాలేదట. ఉత్తర్వు ఇచ్చి ఏడాది పైనే అయిందట. దరఖాస్తు చేసుకున్న వితంతువులందరికీ వెంటనే పెన్షన్ ఇప్పించాలని జిల్లా రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎల్. నరసింహయ్య కోరుతున్నాడు.

ఆత్మకూరు జనత

జనతా అధ్యక్షుడు బాబురెడ్డిని ఆత్మకూరీయులు కూడా సత్కరించారు. ఉదయం శ్రీ తాళపరెడ్డి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన కార్యకర్తలసభ; సాయంత్రం బహిరంగసభ జరిగాయి. ఘనంగానే జరిగాయి శ్రీ జపి కొండయ్య శ్రీ జైపాల్ రెడ్డి మాట్లాడారు: శ్రీ అల్లారెడ్డి అబ్బయ్య రెడ్డి కలువా కన్నారు; శ్రీ సంజీవరావు పెండనాల వెళ్లివాడు.

అల్లూరులో బాబుల్ రెడ్డి

జనతాధ్యక్షుడు శ్రీ పి. బాబుల్ రెడ్డిని 13 తేది అల్లూరు ప్రయస్సు సన్మానం చారు. కర్ అధ్యక్షుడు శ్రీ డి వెంకటేశ్వర్లు. హైకోర్టు న్యాయవాది శ్రీ పెంచలా వెంకట్రామరెడ్డి, శ్రీ వై. బలరామరెడ్డి, శ్రీ ఎం. కృష్ణమూర్తాచార్యులు తదితర గ్రామ ప్రముఖులతోపాటు జనతా ముఖ్యుడు శ్రీ జైపాల్ రెడ్డి మాట్లాడారు. డాక్టర్ రామమూర్తి స్వాగతవందనాలు చెప్పారు.

మునుమూరు దొంగ

కావలితాలూకా మునుమూరులో ఒక ఎలక్ట్రిక్ మోటారు దొంగిలిస్తుండగా, గుంజి పోలయ్య అనే వ్యక్తిని పట్టుకొని అరెస్టు చేశారట.

——

సింహపురి

(5 వ పేజి కొరవ)

వుండరాదు! ఒకవేళ తొలగించినా ఈ పిరి దండిగేకాని, దగా యింపకొని పోయే వాళ్ళేమో పోతూనేవుంటారాదు!

ఒక్కొక్క సెంటర్లో రోజుకు సగటు రెండు గుర్రాల్ని పట్టుకొని, కేసులుపెడితే, అప్పుడైనా కొంత ఒకదారికొస్తారేమో ఈ సైకిళ్ళు, రిక్షాల అబంధరాయణం. పోలీసు కానిస్టేబుల్ ఉండాల్సినచోటవుండడు; ఉండకూడనిచోట వుంటుంది. ట్రాఫిక్ మాటవచ్చేసరికి సిబ్బంది చాలడంలేదన్న రెడిమేడ్ సమాధానం వస్తుంటుంది. ఉన్న సిబ్బందైనా సక్రమంగా వుందా? వాళ్ళున్నా ట్రాఫిక్ రూల్సును ఖచ్చితంగా అమలుజరుపుతున్నారా? ఏమీ దరఖాస్తనవసరంలేదు: ట్రాఫిక్రూల్సును ఉల్లంఘించినవార్ని పట్టుకోమనండిచాలు; అంతా దానంతటదే దారికొస్తుంది

పోలీసువారికొక మొబైల్ వ్యాన్ వుంది అది ఏమి చేస్తుంటుందో తెలియదుగానీ. ఇటీవల మాత్రం రాత్రిపూట టౌనులో గస్తీ తిరగడానికి ఉపయోగిస్తున్నట్టున్నారు. ఆ మొబైల్ వ్యాన్ తో ఉదయం, సాయంకాలం టౌనులో రద్దీగా వున్న ప్రాంతాల్లో తిరుగుతూ, ట్రాఫిక్ను క్రమబద్ధం చేస్తే చాలావరకు పరిస్థితి అదుపులోకి వస్తుంది. రాబోవే ట్రాఫిక్ పెట్టారు- గాంధీబొమ్మవద్ద. ఎ. ఆర్. కాలేజివద్ద, ఎంతమంది పాటిస్తున్నారు? పాటించని వాళ్ళను ఎవరు అడుగుతున్నారు?

పోలీసు కాస్త శ్రద్ధవహిస్తే ట్రాఫిక్ క్రమబద్ధమవుతుంది. మనలో మార్పు రావాలి. అది మాటలతోరాదు; పోలీసు అదుపుతో రావాలి. అంతే!

పోతే టౌనులో రిక్షాలసంఖ్య విపరీతమైపోయింది. ఇప్పుడు లైసెన్సులివ్వడం వున్నట్టులేదు. అందువల్ల రిక్షాలసంఖ్య పెరిగిపోయింది. ఇటీవల పోలీస్ వారి సమావేశంలో అధికారులే అంటున్నారట- టౌనులో ఏడెనిమిదివేల రిక్షాలున్నాయని. ట్రాఫిక్ రాపిడికి రిక్షాలు కూడా ఒక ప్రధానకారణం. ఆ పేదవాళ్ల నోరుకొట్టాలనికాదుగాని. రిక్షాలను అదుపులో పెట్టడం అవసరం. లైసెన్స్ వుండాలి. ఎవరుపడితేవాళ్ళు రిక్షా తొక్కడమైపోయిందిప్పుడు వాళ్ళకు ట్రాఫిక్ రూల్సు తెలియవు: వాటిని పాటించాలనే జ్ఞానమూ వుండదు రోడ్డుమీద విచ్చలవిడిగా తిరుగుతూ ట్రాఫిక్ అంతటికీ అంతరాయం కల్గిస్తున్నాయి రిక్షాలు.

టౌనుబస్సులు సరేసరి అదొక ప్రైవేట్ విహారమే! రవాణాశాఖీయులు పట్టించుకోవడమేలేదనుకోండి; పోలీసు సరాసరా వాటిజోలికి పోవడమేలేదు. (ఒక్క టౌన్ 'జోలి' అని అన్నాము: కాని 'జోరె' అనలేదు.గమనించండి!) పోలీసులే టౌను బస్సులకు అడుగుపెట్టేయుండి. పోలీసు ఎదుటనే బస్సులొకదానిమీద మరొకటి పోటీపడుతూ రోడ్డుడ్డంగా నిలిపేస్తున్నారు. మద్రాసుబస్టాండువద్ద. గాంధీ బొమ్మవద్ద తరచుజరిగే సన్నివేశమిది. అడిగే దిక్కేది?

ఎవరికివారు 'ఈ రోడ్డు నాది, నా సొంతం' అనే ధోరణిలో వుండడంవల్లనే ఈ ట్రాఫిక్ అరాచకమూ చాలామటుకు వస్తుంది. సైకిల్‌వాలా ఈరోడ్డు తనకోసమే ఏర్పడిందనుకున్నాడు. మరెవరికీ రోడ్డుమీద వెళ్ళేహక్కులేనట్టు. విచ్చలవిడిగా, ఎంత రద్దీలోనైనా దూసుకపోతాడు. రిక్షావాలా కూడా ఏమీకానిసినట్టు వెనక వాహనాలు వస్తున్నా సరే, తన గిరాకీలతో నింపాదిగా తనయిష్టంవచ్చినట్టు పోవల్సిందే! ఒక్కొక్కసారి నడిరోడ్డుమీద సిట్టుకూడా వేస్తుంటాయి కొన్ని రిక్షాలు. అడిగేవారెవరు?

టౌనుబస్సులుకూడా అంతే! రోడ్డుమీద ఎవరో వాహనంపోతుందే; పాపం, జనమైనా నడిచిపోతున్నారే అనేస్పృహ టౌను బస్సులకు వుండేట్టులేదు. రోడ్డుమీద ఎక్కడంటికే అక్కడ, ఎటుపడితే అటు ఆపడం; ఒళ్ళుతెలియని వేగంతో పోవడం. ఇదంతా చూస్తుంటే. టౌను బస్సులవాళ్లు ఈరోడ్లను సొంతంచేసుకున్నారా అనిపించకమానదు.

మరి ఈ పరిస్థితి ఎప్పటికి మారుతుందో, అసలు మారుతుందో లేదో- ఎవరు చెప్పగలరు?

——

విక్రయ అగ్రిమెంటు ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునదేమనగా మా కక్షిదారులైన ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగు సొసైటీ నెం కె 817/82 నెల్లూరు సెక్రటరీగారు యిచ్చిన సంజాయిషీ మేరకు ఈ విధముగా తెలియజేయడమైనది. మా కక్షిదారు 11-3-82 తేదీన టొడ్డు వెంకటరమణయ్య వగైరాల వద్ద య. 4-50 ట్లు. భూమిని విక్రయం చేయవలసి సదరు పై చెప్పబడిన తేదీన విక్రయ అగ్రిమెంటుగూడ రాసుకొని యున్నారు. సదరు స్థలముపైన ఎవరికైన ఏ విధమైన అధికారములున్న ఆక్షేపణ 15 రోజుల లోపల తెలుపుకొనవలసినది.

— షెడ్యూలు —

నెల్లూరు డిస్ట్రిక్టు రిజిస్ట్రేషను, నెల్లూరు సబ్ రిజిస్ట్రేషను, నెల్లూరు తాలూకా బుజబుజ నెల్లూరు గ్రామమునకు చెందిన-

1)	F. Dis No. 537/81	S. No. 63/1-P	Ac. 1-48
2)	F. Dis No. 538/81	S. No. 63/1-P	Ac. 1-47
3)	F. Dis No. 536/81	S. No. 63/1-P	Ac 1-55
		Total	Ac. 4-50

భూమి హద్దులు : తూర్పు: డొంక, భూమి. దక్షిణం: గాదం శంకరయ్య వగైరాల భూమి. పడమర: జి. యన్. టి. రోడ్డు. ఉత్తరము : గవర్నమెంటు వారి భూమిన్నీ ఈ హద్దులలోని య. 4-50 సెంట్లు భూమిన్ని ఇందుకు సంబంధించిన యావత్తు హక్కులున్నూ.

-నేతి సుబ్రహ్మణ్యం
అడ్వకేటు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ

లక్ష్మీపురం, నెల్లూరు-2.

మా వద్ద నాన్ లెవీ యగ్రగింట్ల సిమెంటు కొత్తస్టాకు వచ్చియున్నది. పర్మిట్ లేకుండా యెన్నిబస్తాలైనా విక్రయింపబడును.

నాణ్యతగల నల్లసిమెంటు - నిర్ణీతధర

మేనేజరు
ఆం.ప్ర. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ.
నెల్లూరు-2 ఫోన్ : 4912.

వధువు కావలెను

28 సం వయస్సుగల, అమెరికాలో ఉన్నతమైన ఉద్యోగముచేయు అమరా నాగరాజారావు M. Pharm. (స్వ. గో. వాత్సకుల, మే. గో కవటకుల)కు అందమైన ప్రొఫెషనల్ డిగ్రీకలిగిన ఉన్నత వైశ్యకుల వధువు కావలెను.

అమరా సుబ్బారావు
నెల్లూరు కాడయ్య పాన్ బ్రోకర్స్.
విద్యాలయం రోడ్, కావలి-524201.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore-1, (A. P)